# విశాల భారతి

5-02-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 34




## గద్దర్ అవార్డులతో టాలీవుడ్‌కు కొత్త వెలుగు

- తెలుగు సినిమాకు తెలంగాణ ప్రభుత్వం ఫుల్ సపోర్ట్
- హైదరాబాద్‌ను గ్లోబల్ ఫిల్మ్ హబ్‌గా మార్చే లక్ష్యం
- ప్రజా గాయకుడు గద్దర్ పేరిట ప్రతిష్టాత్మక అవార్డులు
- మార్చి 19న (ఉగాది) గ్రాండ్ లెవల్‌లో అవార్డుల వేడుక
- యువతకు, టెక్నీషియన్లకు భారీగా ఉపాధి అవకాశాలు
- పారదర్శకతతో కూడిన ఎంపికే జ్యూరీ ప్రధాన బాధ్యత

02




# మా విజయాన్ని అడ్డుకోలేరు..!

కేసీఆర్ అహంకారమే బీఆర్ఎస్ పతనానికి కారణం: సీఎం రేవంత్

నల్లగొండలో జరిగిన సభ కేవలం రాజకీయ ప్రసంగంలా కాకుండా కేసీఆర్ కుటుంబానికి ఒక బహిరంగ హెచ్చరికలా సాగింది. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే అది తెలంగాణకు ఇచ్చినట్లుగా చిత్రీకరించడాన్ని రేవంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. "కేసీఆర్ అంటే తెలంగాణ కాదు.. తెలంగాణ అంటే కేసీఆర్ కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

- నోటీసులు కేసీఆర్‌కే తప్ప తెలంగాణకు కాదు, తప్పుదారి పట్టించొద్దు
- ఎర్రవెల్లి, జన్వాడ ఫామ్‌హౌస్‌లు ప్రజలకు ఇచ్చేయాలని సవాల్
- ప్రొఫెసర్ జయశంకర్ సార్ మాత్రమే తెలంగాణ జాతిపిత
- ఫోన్ ట్యాపింగ్‌లు చేసిన వారికి నైతిక హక్కు లేదని విమర్శ
- చట్టం ముందు అందరూ సమానమే, విచారణలో ఎవరికీ మినహాయింపు ఉండదు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఒకవేళ కేసీఆర్‌కు ఇచ్చే నోటీసులు తెలంగాణకు ఇచ్చినట్లుగా భావిస్తే, ఆయన వ్యక్తిగత ఆస్తులైన ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్‌లలోని ఫామ్‌హౌస్‌లు కూడా తెలంగాణ ప్రజల ఆస్తిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.మీ టీవీ ఛానళ్లు, పేపర్లను ప్రజలకు అప్పగించే దమ్ముందా అని సీఎం సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ అస్తిత్వం, గౌరవం అనేవి ఏ ఒక్క కుటుంబానికో పరిమితం కావని రేవంత్ రెడ్డి గట్టిగా చెప్పారు. తెలంగాణ జాతిపిత ఎవరన్న అంశంపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఈ రాష్ట్రానికి ప్రొఫెసర్ జయశంకర్ సార్ మాత్రమే జాతిపిత అని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని 'తెలంగాణ తల్లి'గా గుండెల్లో పెట్టుకుంటామని రేవంత్ ప్రకటించారు. ఉద్యమ ముసుగులో అధికారాన్ని అనుభవించి, ఇప్పుడు తమను తాము జాతిపితలుగా ముద్ర వేసుకోవాలని చూడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ప్రజల ఆకాంక్షల కంటే తమ స్వార్థమే ముఖ్యమని భావించే వారికి అటువంటి గౌరవం దక్కదని ఆయన స్పష్టం చేశారు.

మిగతా 2లో..

# పవన్ నటన సాగుతుందా?

- మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున పవన్ కళ్యాణ్ ప్రచారం ఖరారు
- నారపరాజు రామచంద్రరావు అభ్యర్థనతో రంగంలోకి ఏపీ డిప్యూటీ సీఎం
- తెలంగాణ సంస్కృతిని గతంలో పవన్ అవహేళన చేశారన్న విమర్శలు
- పవన్ వల్ల బీజేపీకి డిపాజిట్లు కూడా రావని కాంగ్రెస్ ఎద్దేవా
- తెలంగాణ సెంటిమెంట్ పాలిటిక్స్‌లో పవన్ ఇమేజ్ సరిపోదన్న వాదన
- సెటిలర్ల ఓట్లు కూడా చీలే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకుల అంచనా



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు మరోసారి పవన్ కళ్యాణ్ పేరు మారుమోగుతోంది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా ఆయన ప్రచారం చేయబోతున్నట్లు వస్తున్న వార్తలు ఇక్కడి రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించాయి. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు కోరిక మేరకు పవన్ ఈనెల 7, 8 తేదీల్లో పర్యటించబోతున్నారు. అయితే, ఒక పక్క ఆంధ్రప్రదేశ్‌లో ఉప ముఖ్యమంత్రిగా బిజీగా ఉన్న పవన్, అక్కడ పాలనను గాలికొదిలేసి తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి రావడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ అస్తిత్వ పోరాట సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యలను ఇక్కడి జనం ఇంకా మర్చిపోలేదన్న విషయం స్పష్టమవుతోంది. రాజకీయంగా చూస్తే, తెలంగాణలో బీజేపీకి సరైన నాయకత్వం లేకనే పవన్ కళ్యాణ్ లాంటి గ్లామర్ స్టార్‌ను రంగంలోకి దించుతున్నారని కాంగ్రెస్ గట్టిగా వాదిస్తోంది. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నట్టుగా, సొంత కేడర్‌పై నమ్మకం లేని బీజేపీ, ఇప్పుడు సినిమా నటుల ఇమేజ్ వెనుక దాక్కుంటోంది. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ కూడా

మిగతా 2లో..



## ఇక మిగిలింది కడియం, దానమే

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు స్పీకర్ క్లీన్ చిట్
- అనర్హత పిటిషన్ తిరస్కరణతో ఊపిరి పీల్చుకున్న ఎమ్మెల్యే
- సుప్రీంకోర్టు డెడ్ లైన్ భయంతోనే స్పీకర్ నిర్ణయం
- 10 మందిలో ఎనిమిది మంది ఎమ్మెల్యేల కేసులు పరిష్కారం
- కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై త్వరలో నిర్ణయం
- కొత్త పిటిషన్లతో బీఆర్ఎస్ న్యాయపోరాటం చేసే అవకాశం

03

## బీఆర్ఎస్ డబ్బులు తీసుకుని కాంగ్రెస్‌కి ఓటు వేయండి



06

## మోదీ సైన్యం చేతులు కట్టేశారు

నరవణె పుస్తకాన్ని ప్రధానికి నేరుగా ఇస్తానన్నారు రాహుల్

- ప్రధాని తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని విమర్శించారు
- సరైన స్పందన లేక సైన్యాధిపతి ఒంటరినయ్యారని పేర్కొన్నారు
- చైనా ట్యాంకులు వస్తున్నా కాల్పులు జరపలేదనని ఆరోపించారు
- వాస్తవాలు తెలుసుకోవడానికి యువత ఈ బుక్ చదవాలన్నారు
- కేంద్ర మంత్రి బిట్టును 'ద్రోహి' అని రాహుల్ విమర్శించారు

03






## సిట్ విచారణ అంతా డ్రామా

- సీఎం రేవంత్‌రెడ్డి బినామీ కంపెనీకి రూ.6వేల కోట్ల టెండర్లు
- కేఎల్ఎస్ఆర్ సంస్థ దివాలా తీసినా కాంట్రాక్టులు కట్టబెట్టారు
- సుప్రీంకోర్టు నోటీసుల నుంచి తప్పించుకోవడానికే 'సిట్' డ్రామా
- గతంలో సీఎం వాడిన కారు కూడా ఆ కంపెనీ పేరుతోనే ఉంది
- దావోస్ పర్యటన తర్వాత 4 రోజులు సీఎం ఎక్కడ మాయమయ్యారు?
- ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్తాం

03



## తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్

- కాంగ్రెస్ వైఫల్యాలపై నితిన్ నబీబ్ నిప్పులు
- రుణమాఫీ, రైతు భరోసా హామీల విస్మరణ.
- తెలంగాణపై కేంద్రం వరాల జల్లు
- ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో అవినీతి దందా
- వక్ఫ్ బోర్డు బలోపేతం - హిందూ ఆలయాల నిర్లక్ష్యం
- సనాతన ధర్మంపై దాడులను సహించబోం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ గడ్డపై మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. మహబూబ్‌నగర్ సాక్షిగా జరిగిన విజయ సంకల్ప సమ్మేళనంలో బీజేపీ జాతీయ నాయకుడు నితిన్ నబీబ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిజాం నిరంకుశ పాలనను గడగడలాడించిన ఈ గడ్డ, ఇప్పుడు మరో విముక్తి పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ధీశాలురు సాధించిన స్వేచ్ఛను, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం

మిగతా 3లో..

## హెచ్ఐవీ డేంజర్ బెల్స్

- తెలుగు రాష్ట్రాల్లో హెచ్ఐవీ మరణాల పెరుగుదల తీవ్ర ఆందోళనకరం
- 2020-24 మధ్య ఏపీలో 32,642 మంది బాధితుల మరణం
- తెలంగాణలో ఇదే కాలంలో 11,498 మంది ప్రాణాలు కోల్పోయారు
- గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం, చికిత్సలో జాప్యం ప్రధాన కారణం
- యువతలో వైరస్ వ్యాప్తి పెరగడం వైద్య వర్గాలను కలవర పెడుతోంది
- స్టిగ్మా కారణంగా పరీక్షలకు దూరంగా ఉంటున్న బాధితులు






**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


తెలుగు రాష్ట్రాల్లో హెచ్ఐవీ పరిస్థితి ఇప్పుడు కత్తిమీద సాములా మారింది. కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, గత నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో కలిపి ఏకంగా 44,140 మంది బాధితులు మరణించడం కలకలం రేపుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. అక్కడ 32,642 మంది మరణించగా, తెలంగాణలో 11,498 మంది ప్రాణాలు కోల్పోయారు. వాస్తవానికి ఒకప్పుడు హెచ్ఐవీ అంటే తక్షణ మరణం అనే భయం ఉండేది. కానీ ఇప్పుడు ఏఆర్‌టీ మందులు అందుబాటులోకి వచ్చాక బాధితులు సాధారణ జీవితం గడపవచ్చు. అయినా ఇన్ని మరణాలు సంభవించడం వెనుక వ్యవస్థాగత లోపాలు, సామాజిక భయం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరణాల సంఖ్య గణనీయంగా పెరగడానికి ప్రధాన కారణం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల కొరతే. గ్రామాల్లో ఉన్న బాధితులకు సరైన సమయంలో స్క్రీనింగ్ పరీక్షలు జరగడం లేదు.

మిగతా 3లో..

# పవన్ 'నటన' సాగుతుందా?

**మొదటిపేజీ తరువాయి**

స్థానిక సమస్యలు, ప్రాంతీయ అస్తిత్వంపైనే దృష్టి పెడతారు కానీ, పొరుగు రాష్ట్ర నేతల మాటలకు ప్రభావితం కారు. బీజేపీ ఉనికి కోల్పోతుందనే భయంతోనే పవన్ కళ్యాణ్‌ను పిలిపిస్తోందని, ఇది ఆ పార్టీ బలహీనతకు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పవన్ కళ్యాణ్ గతంలో తెలంగాణ భాషను, ఇక్కడి యాసను అవహేళన చేశారనే ఆరోపణలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన వైఖరి ఎలా ఉండేదో అందరికీ తెలిసిందే. ఇప్పుడు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వస్తే, తెలంగాణ ప్రజలు దానిని ఆమోదిస్తారా అనేది పెద్ద ప్రశ్న. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలంటే స్థానిక నాయకులు, స్థానిక సమస్యలే కీలకం. అటువంటి చోట ఏపీ రాజకీయాల్లో బిజీగా ఉండే పవన్ వచ్చి మాట్లాడితే, అది ఓటర్లను ఆకట్టుకోవడం కంటే కూడా గందరగోళానికే దారితీసే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తెలంగాణలో చాలా బలంగా ఉంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయం తర్వాత కేడర్ ఫుల్ జోష్‌లో ఉంది. 90 శాతం మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని బొమ్మ మహేష్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ రాక వల్ల బీజేపీకి కొత్తగా వచ్చే ఓట్లు ఏవీ ఉండవని, పైగా పవన్ వ్యతిరేక ఓటర్లు అందరూ ఏకమయ్యే ప్రమాదం ఉందని విశ్లేషణలు సాగుతున్నాయి. తెలంగాణలో పవన్ కళ్యాణ్ రాజకీయ శక్తి ఎప్పుడూ నామమాత్రమే అన్నది గత ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి. జనసేనకు ఇక్కడ సరైన ఓటు బ్యాంకు లేకపోవడం కూడా ఒక ప్రధాన ప్రతిబంధకం.



నారపరాజు రామచంద్రరావు పవన్‌ను ఒప్పించడంలో విజయం సాధించినా, క్షేత్రస్థాయిలో బీజేపీ కార్యకర్తలకు పవన్ రాకపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. స్థానికంగా కష్టపడి పనిచేసే నాయకులను కాదని, సినిమా గ్లామర్‌ను నమ్ముకుంటే అది అసలుకే ఎసరు పెడుతుందని కొందరు భావిస్తున్నారు. పవన్ కేవలం కొన్ని గంటల ప్రచారంతో ఫలితాలను మార్చేయగలరా అంటే సమాధానం 'లేదు' అనే వినిపిస్తోంది. ఓటర్లు ఇప్పుడు చాలా చైతన్యవంతులయ్యారు. ఏపీలో ఒకలా, తెలంగాణలో ఒకలా మాట్లాడే ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. పవన్ ప్రభావం కేవలం ఫోటోలు, వీడియోలకే పరిమితం అవుతుంది తప్ప ఓట్లుగా మారడం కష్టమే. తెలంగాణ సంస్కృతిని అవహేళన చేసిన చరిత్ర ఉన్న పవన్ కళ్యాణ్‌ను ఈ గడ్డపై ప్రజలు నమ్మరని కాంగ్రెస్ చేస్తున్న వాదనలో నిజం లేకపోలేదు. గతంలో పవన్ చేసిన ప్రసంగాలు, తెలంగాణ నేతలపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ ప్రజల మనసుల్లో ఉన్నాయి. పవన్ కళ్యాణ్ కేవలం బీజేపీకి ఒక ప్రచార అస్త్రంగా మాత్రమే మిగిలిపోతారే తప్ప, పార్టీకి గెలుపును తెచ్చిపెట్టే శక్తిగా మారలేరు. పవన్ రాక వల్ల కొంత హడావుడి జరిగినా, అది కేవలం సోషల్ మీడియాకు మాత్రమే పరిమితం అవుతుంది. బీజేపీ డిపాజిట్ల కోసం పడుతున్న పాట్లు చూస్తుంటే ఆ పార్టీ దీనావస్థ అర్థమవుతోందని ప్రత్యర్థులు ఎద్దేవా చేస్తున్నారు.

ప్రచారానికి వెళ్లే మున్సిపాలిటీల్లో కూడా పవన్‌కు నిరసనలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎందుకంటే తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరించిన వ్యక్తులకు ఇక్కడ చోటు లేదని పలు విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వహించకుండా, పక్క రాష్ట్ర రాజకీయాల్లో వేలు పెట్టడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవేళ ఆయన ప్రచారానికి వచ్చినా, ప్రజలు ఆయన సినిమా ఇమేజ్ చూస్తారే తప్ప, ఓట్లు మాత్రం బీజేపీకి వేస్తారన్న నమ్మకం లేదు. ఇది బీజేపీకి రాజకీయంగా పెద్ద రిస్క్ అనే చెప్పాలి. బీజేపీ వ్యూహం ప్రకారం పవన్ రాకతో యూత్ ఓట్లు కొల్లగొట్టవచ్చని భావిస్తున్నారు. కానీ తెలంగాణ యువత ఇప్పుడు ఉపాధి, అభివృద్ధిని కోరుకుంటున్నారు తప్ప సెలబ్రిటీల ప్రసంగాలను కాదు. పవన్ కళ్యాణ్ తన సినిమాల్లో చెప్పే డైలాగులు రాజకీయాల్లో వర్కవుట్ కావని ఇప్పటికే అనేకసార్లు రుజువైంది. తెలంగాణ ప్రజల నాడిని పట్టుకోవడంలో బీజేపీ వైఫల్యం చెందిందని, అందుకే పవన్‌ను ఆశ్రయించిందని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ బలోపేతంగా ఉన్న తరుణంలో ఇటువంటి గ్లామర్ పాలిటిక్స్ సాగవని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయో ఇప్పటికే ప్రజల్లో ఒక స్పష్టత ఉంది. స్థానిక పాలనలో మార్పు రావాలని కోరుకునే ప్రజలు, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండే నేతలకే పట్టం కడతారు. పవన్ కళ్యాణ్ వచ్చి వెళ్ళిపోయిన తర్వాత బీజేపీ అభ్యర్థులు మళ్లీ ఒంటరిగా పోరాడాల్సిందే. ఈనెల 11వ తేదీన జరిగే పోలింగ్‌లో పవన్ ప్రచారం ప్రభావం శూన్యమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రచారం కోసం ఎంతమంది స్టార్లు వచ్చినా, ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పనిచేసే వారికే విజయం దక్కుతుంది. ఈ విషయంలో కాంగ్రెస్ వేస్తున్న ఎత్తుగడలే బీజేపీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన బీజేపీకి ఒక ఖరీదైన ప్రయోగం మాత్రమే. ఇది పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపడం కంటే, ప్రత్యర్థులకు విమర్శించే అవకాశాన్ని ఎక్కువగా ఇచ్చింది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా పవన్ వ్యవహరించారనే ముద్ర పోనంత వరకు, ఆయన ఇక్కడ సక్సెస్ కావడం అసాధ్యం. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత పవన్ ఇమేజ్ తెలంగాణలో ఎంతవరకు పనిచేస్తుందో తేలిపోనుంది. మొత్తానికి పవన్ పర్యటన బీజేపీకి మేలు చేయడం కంటే, ఆ పార్టీ బలహీనతలను బయటపెట్టేలా ఉంది.



## క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం

**మహబూబాబాద్, విశాలభారతి:**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం, ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించడం, సమయానికి సరైన చికిత్స అందేలా చేయడమే ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న జరుపుకునే ఈ దినోత్సవం కేవలం ఒకరోజు కార్యక్రమం కాదని, మానవాళి ఆరోగ్యం కోసం సాగుతున్న నిరంతర ఉద్యమమని పేర్కొన్నారు. 2025-2027 సంవత్సరాల ప్రచార థీమ్ "యునైటెడ్ బై యూనిక్" ప్రతి క్యాన్సర్ రోగి ప్రయాణం ప్రత్యేకమైనదైనా, సమాజం మొత్తం కలిసి క్యాన్సర్ భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచిస్తుందన్నారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ గణాంకాల ప్రకారం దేశంలో క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో కూడా పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందని తెలిపారు. జీవనశైలి మార్పులు, పొగాకు వినియోగం, శారీరక శ్రమ లోపం, కాలుష్యం వంటి అంశాలు క్యాన్సర్ వ్యాప్తికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయని నిపుణులు హెచ్చరించారు. మాతా శిశు సంక్షేమ, ఎన్సీడీసీఎస్, టీబీ-ఎయిడ్స్ విభాగాల అధికారులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో స్క్రీనింగ్, అవగాహన కార్యక్రమాలు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల పాత్ర కీలకమని, ప్రజలు భయాలు, అపోహలు వీడి ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆరోగ్య విభాగాల అధికారులు, సిబ్బంది, ఆరోగ్య విద్యా బోధకులు పాల్గొని క్యాన్సర్ నివారణపై అవగాహన ప్రతిజ్ఞ చేశారు.

## గద్దర్ అవార్డులతో టాలీవుడ్‌కు కొత్త వెలుగు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధి విషయంలో చాలా క్లారిటీతో ఉంది. సినిమా రంగానికి కావాల్సిన అన్ని రకాల వసతులు కల్పిస్తూ టాలీవుడ్‌ను మరింత ఎత్తుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తాజాగా సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో ఒక ఇంపార్టెంట్ మీటింగ్ నిర్వహించారు. కేవలం ఒక పరిశ్రమగానే కాకుండా, లక్షలాది మందికి ఉపాధి ఇచ్చే అద్భుతమైన వేదికగా సినిమాను ప్రభుత్వం గుర్తిస్తోంది. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి ఫిల్మ్ డెస్టినేషన్‌గా మార్చాలనే పట్టుదలతో ప్రస్తుత సర్కార్ అడుగులు వేస్తోంది. హైదరాబాద్ ఇప్పటికే ఐటీ రంగంలో దూసుకుపోతుండగా, ఇప్పుడు సినీ రంగంలో కూడా తన పవర్‌ను చూపించబోతోంది. కేవలం తెలుగు సినిమాలకే పరిమితం కాకుండా, దేశ విదేశాలకు చెందిన అన్ని భాషల చిత్ర పరిశ్రమలు ఇక్కడ తమ కార్యకలాపాలను విస్తరించేలా ప్రభుత్వం అనుకూల వాతావరణం సృష్టిస్తోంది. దీనివల్ల హైదరాబాద్ ఫ్యూచర్‌లో గ్లోబల్ ఫిల్మ్ సెంటర్‌గా మారుతుందని భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా షూటింగ్‌ల నుంచి పోస్ట్ ప్రొడక్షన్ వరకు ప్రతి దశలోనూ అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ఇది రాబోయే కాలంలో సినీ ప్రపంచ మార్కెట్‌కు మన నగరాన్ని కేరాఫ్ అడ్రస్‌గా మార్చనుంది. సినిమా అంటే కేవలం హీరో హీరోయిన్లు మాత్రమే కాదు, తెర వెనుక వేల సంఖ్యలో టెక్నీషియన్లు కష్టపడతారు. ఈ పరిశ్రమ విస్తరిస్తే లైట్ బాయ్ నుంచి డైరెక్టర్ వరకు ప్రతి ఒక్కరికీ మెరుగైన అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా ఈ తరం యువతకు సినిమాల పట్ల ఉన్న క్రేజ్‌ను గమనించి, వారికి కొత్త ఉపాధి మార్గాలను చూపాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. కొత్త టెక్నాలజీతో సినిమాలు తీసే యువ దర్శకులు, టెక్నీషియన్లకు భవిష్యత్తులో మంచి రోజులు వస్తాయని భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. టాలెంట్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఇండస్ట్రీలో సరైన గుర్తింపు దక్కేలా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమాజం కోసం, సామాన్యుల గొంతుకగా మారి తన జీవితాన్ని కళకే అంకితం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. ఆయన పేరు మీదే ప్రభుత్వం ఇప్పుడు సినిమా అవార్డులను అనౌన్స్ చేసింది. ప్రజల కోసం పోరాడిన ఒక ప్రజా గాయకుడి స్మారకార్థం ఈ పురస్కారాలను ఇవ్వడం వల్ల అవార్డుల స్థాయి మరింత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.



గతంలో ఉన్న అవార్డుల సంప్రదాయాన్ని మరింత గ్రాండ్‌గా, నిజాయితీగా కొనసాగించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. గద్దర్ పేరు సినిమా రంగానికి ఒక స్ఫూర్తిని ఇస్తుందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం మీటింగ్‌లో వివరించారు. అవార్డుల ఎంపిక విషయంలో జ్యూరీ సభ్యులకు భట్టి విక్రమార్క ఒక కీలకమైన సూచన చేశారు. కేవలం ప్రతిభ ఆధారంగానే, ఎలాంటి పక్షపాతం లేకుండా విన్నర్లను ఎంపిక చేయాలని చెప్పారు. ట్రాన్స్‌పరెన్సీ లేదా పారదర్శకత అనేది ఈ అవార్డుల మెయిన్ థీమ్ కావాలని ఆయన కోరారు. ఒక సినిమా లేదా ఒక కళాకారుడు చేసిన కృషిని నిజాయితీగా గుర్తించినప్పుడే ఆ అవార్డుకు సార్థకత చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. జ్యూరీ సభ్యులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, అర్హులకు మాత్రమే పురస్కారాలు అందేలా చూడాలని డిప్యూటీ సీఎం గట్టిగా చెప్పారు. ఈ ఏడాది అవార్డుల వేడుకను చాలా వైభవంగా నిర్వహించేందుకు డేట్ కూడా ఫిక్స్ అయింది. తెలుగు వారి పండుగ అయిన ఉగాది రోజున, అంటే మార్చి 19న ఈ గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం జరగనుంది. కొత్త సంవత్సరంలో కొత్త ఆశలతో కళాకారులను సత్కరించడం ద్వారా ఇండస్ట్రీకి కొత్త ఎనర్జీ వస్తుందని ప్రభుత్వం నమ్ముతోంది. ఈ వేడుకను కేవలం ఒక ఈవెంట్‌లా కాకుండా సినిమా రంగానికి సంబంధించిన ఒక పెద్ద పండుగలా చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా శరవేగంగా జరుగుతున్నాయి.

అవార్డుల కోసం పోటీ పడే చిత్రాల పరిశీలన ప్రక్రియ కూడా త్వరలోనే మొదలుకానుంది. ఫిబ్రవరి 6వ తేదీ నుంచే గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ ప్రక్రియను ప్రారంభించాలని జ్యూరీ నిర్ణయించింది. వచ్చిన ఎంట్రీలలో అత్యుత్తమమైన వాటిని ఎంపిక చేయడం కోసం ఒక పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఏ రంగంలో ఎవరు బెస్ట్ అన్నది శాస్త్రీయంగా విశ్లేషించి ఫైనల్ లిస్ట్ రెడీ చేస్తారు. ఈ స్క్రీనింగ్ ప్రాసెస్ పారదర్శకంగా జరగాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనివల్ల చిన్న సినిమాలకు కూడా సరైన గుర్తింపు వచ్చే ఛాన్స్ ఉంది. హైదరాబాద్ నగరం కేవలం తెలుగు వారికే కాదు, దేశ వ్యాప్తంగా ఉన్న కళాకారులకు ఒక హబ్ లాంటిది. ఇక్కడి కల్చర్, భౌగోళిక పరిస్థితులు సినిమా షూటింగ్‌లకు ఎంతో అనువుగా ఉంటాయి. అందుకే అన్ని భాషల నిర్మాతలు హైదరాబాద్ వైపు చూస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు ఇక్కడి స్టూడియోల వైపు ఆకర్షితులయ్యే అవకాశం ఉంది. ఇలా విదేశీ పెట్టుబడులు మరియు ప్రాజెక్టులు ఇక్కడికి వస్తే లోకల్ టాలెంట్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుంది. భవిష్యత్తులో సినిమా మేకింగ్‌కు హైదరాబాద్ ఒక్కటే మెయిన్ డెస్టినేషన్ కావాలన్నది ప్రభుత్వం విజన్. సినిమా రంగం అనేది కేవలం ఎంటర్టైన్మెంట్ మాత్రమే కాదు, అది ఒక పెద్ద ఎకానమీ. వేల కోట్ల రూపాయల బిజినెస్ జరిగే ఈ ఫీల్డ్‌లో ఎంతో మంది తమ జీవితాలను వెతుక్కుంటున్నారు. ప్రభుత్వం సపోర్ట్ ఉంటే ఈ బిజినెస్ మరింతగా పెరుగుతుంది. తద్వారా రాష్ట్రానికి ఆదాయం రావడంతో పాటు, పరోక్షంగా చాలా మందికి లాభం కలుగుతుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పినట్లుగా, ప్రభుత్వం నుంచి లభించే ఈ సపోర్ట్ వల్ల చిన్న సినిమాలకు కూడా థియేటర్ల దగ్గర నుంచి ప్రమోషన్ వరకు అన్ని రకాలుగా మేలు జరుగుతుంది. మొత్తానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు సినిమా రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. గద్దర్ పేరుతో అవార్డులు ఇవ్వడం ఒక ఎమోషనల్ టచ్ అయితే, హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్ చేయాలనుకోవడం ఒక స్ట్రాటజిక్ మూవ్. ఈ నిర్ణయాలు పక్కాగా అమలైతే రాబోయే రోజుల్లో టాలీవుడ్ స్థాయి మరో మెట్టు పైకి వెళ్తుంది. మార్చి 19న జరగబోయే అవార్డుల వేడుక సినిమా ఇండస్ట్రీలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. టాలెంట్ ఉంటే చాలు, ప్రభుత్వం వెంటే ఉంటుందనే భరోసా ఇప్పుడు కనిపిస్తోంది.

# మా విజయాన్ని అడ్డుకోలేరు..!





**మొదటిపేజీ తరువాయి**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీఎం ఘాటుగా స్పందించారు. భార్యాభర్తల మధ్య జరిగే అత్యంత ప్రైవేట్ సంభాషణలను కూడా విన్న వారికి జాతిపిత అని పిలిపించుకునే నైతిక అర్హత లేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వ్యవస్థలను దుర్వినియోగం చేసి, పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించిన వారు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అటువంటి పనులకు సిగ్గుపడాల్సింది పోయి, విచారణ ఎదుర్కోవాల్సి వస్తే తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకోవడం వారి చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. నేరస్తులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. రాజకీయాల్లో ఎవరూ చట్టానికి అతీతులు కారని, కేటీఆర్, హరీష్‌రావులపై జరుగుతున్న విచారణల గురించి రేవంత్ ప్రస్తావించారు. పోలీసులు విచారణకు పిలిచినప్పుడు సామాన్యులకు ఎలాంటి నిబంధనలు ఉంటాయో, వీరికి కూడా అవే వర్తిస్తాయని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఎవరూ కూడా తాము ప్రత్యేకం అని భావించకూడదని హితవు పలికారు. అవసరమైతే నిందితుల ముఖాలకు ముసుగులు వేసి తీసుకువెళ్లే ప్రోటోకాల్‌ను కూడా పోలీసులు అమలు చేయవచ్చని, కానీ పోలీసులు మంచోళ్లు కాబట్టి మర్యాదగా విచారణ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. నిబంధనల ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. నల్లగొండ జిల్లా అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గత పాలకులు పెండింగ్‌లో పెట్టిన సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. నల్లగొండ గడ్డ ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిందని, ఆ నమ్మకాన్ని తాము నిలబెట్టుకుంటామని చెప్పారు. కేసీఆర్ అహంకారం వల్లే బీఆర్ఎస్ పతనమైందని, ఇప్పటికైనా ప్రజల పక్షాన నిలబడటం నేర్చుకోవాలని ఆయన సూచించారు. రానున్న ఎన్నికల్లో తమ కూటమి విజయదుందుభి మోగిస్తుందని, అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు ప్రజలే బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధమైన పాలన సాగుతోందని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గత పదేళ్లలో రాష్ట్ర సంపదను దోచుకున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రతి పైసాకూ లెక్క తేలుస్తామని చెప్పారు. రాజకీయ కక్షసాధింపులకు తాము వ్యతిరేకమని, కానీ తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబం ఎన్ని డ్రామాలు ఆడినా తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వారి అసలు స్వరూపం అందరికీ అర్థమైపోయిందని అన్నారు. పారదర్శకమైన పాలన ద్వారా రాష్ట్ర గౌరవాన్ని పెంచుతామని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



యువతకు ఉద్యోగాల కల్పన, రైతులకు భరోసా ఇవ్వడంలో తమ ప్రభుత్వం ముందుంటుందని రేవంత్ రెడ్డి వివరించారు. కేసీఆర్ పాలనలో కేవలం ప్రగతి భవన్ మెరిసింది తప్ప సామాన్యుడి బతుకులు మారలేదని విమర్శించారు. ఇప్పుడు తాము చేపడుతున్న సంస్కరణలు చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి కూడా వెనకాడబోమని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తు కోసం పని చేసే నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మొత్తానికి నల్లగొండ విజయభేరి సభ ద్వారా రేవంత్ రెడ్డి అటు కేసీఆర్ కుటుంబానికి హెచ్చరికలు పంపడంతో పాటు ఇటు ప్రజలకు తమ ప్రభుత్వంపై భరోసా కల్పించారు. రాజకీయ విమర్శలను తట్టుకోలేక కేసీఆర్ కుటుంబం చేస్తున్న విన్యాసాలు ప్రజల ముందు పారవని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ మరియు ఫామ్‌హౌస్ సంస్కృతిపై ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెను దుమారం రేపుతున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందని రేవంత్ చేసిన వ్యాఖ్యలు, రానున్న రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయనే సంకేతాలను ఇస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల వేళ ఈ విజయభేరి సభ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడమే కాకుండా, వారి గత తప్పిదాలను ప్రజలకు గుర్తు చేయడంలో రేవంత్ రెడ్డి విజయవంతమయ్యారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణను ఒక వ్యక్తిగత ఆస్తిలా భావించిందని, ఆ భ్రమల నుంచి వారు బయటకు రావాలని ఆయన చేసిన సూచనలు ప్రజలను ఆలోచింపజేస్తున్నాయి. రానున్న రోజుల్లో ప్రజా క్షేత్రంలో ఎవరి బలం ఎంతో తేలిపోతుందని, అభివృద్ధి, నిజాయితీ గల పాలనకే ప్రజలు పట్టం కడతారని రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ ఘాటు వ్యాఖ్యలు మరికొన్ని రోజులు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారనున్నాయి. కేసీఆర్ కుటుంబం ఈ విమర్శలపై ఎలా స్పందిస్తుందో చూడాలి. అయితే, రేవంత్ రెడ్డి మాత్రం తన బాణీని మరింత పదును పెట్టి, ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శకత నినాదాలతో తెలంగాణను కొత్త పుంతలు తొక్కిస్తామని ఆయన చేసిన ప్రతిజ్ఞపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది.



## మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలి

- **ఎన్నికల నిర్వహణపై హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు**
- **పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్ శ్యామ్ ప్రసాద్ లాల్**

**మహబూబాబాద్, విశాలభారతి:**

బుధవారం మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్, జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల కాల్ సెంటర్, మీడియా సెంటర్, పరిశీలించారు. ఎన్నికల నిర్వహణపై ఎలాంటి సమస్యలు సలహాలు సూచనలు ఉన్న కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ డేస్ ఫోన్ నెంబర్ 7995074803 లో సంప్రదించాలని ప్రత్యేక హోదాల అధికారి హనుమ నాయక్, నిత్యం షిఫ్టులవారీగా సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మీడియా సెంటర్ లో నిత్యం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వచ్చే వార్తలు , (పెయిడ్ న్యూస్) లను గమనిస్తూ ఉండాలని, పోటీ చేసే అభ్యర్థులు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, ద్వారా ముందస్తు ప్రచార అనుమతులను తీసుకోవాలని, ఎస్ఎస్టి, విఎస్టి, ఎంసీసీ, ఎంసీఎంసీ, ఎఫ్ఎస్టి, అకౌంటింగ్, కంట్రోల్ రూమ్ తదితర విభాగాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు.




అనంతరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, మూడు పోలింగ్ కేంద్రాలు, సాంఘిక సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన కౌంటింగ్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలు, రూల్స్ ప్రకారం పక్కాగా ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ కేంద్రాలు పంపిణీ కేంద్రాలు రిసెప్షన్ తదితర ప్రదేశాలలో పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం, త్రాగునీరు, టెంట్లు, చైర్స్, టేబుల్స్, వాహన సదుపాయం, మెడికల్ క్యాంపు, ఏర్పాటు చేయాలని, సూచించారు. అబ్జర్వర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, కాల్ సెంటర్ నోడల్ అధికారి హనుమ నాయక్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డిఈ ఉపేందర్, టిపిఓ సాయిరాం, అబ్జర్వర్ నోడల్ అధికారి క్రీష్ణవేణి, ఎం.సి.ఎం.సి నోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది కృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# ఇక మిగిలింది కడియం, దానమే

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**





తెలంగాణ శాసనసభలో ఫిరాయింపుల పర్వం ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరుకుంది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విషయంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన సంజయ్ కుమార్, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారనే ఆరోపణల పై ఆ పార్టీ అనర్హత పిటిషన్ దాఖలు చేసింది. అయితే, స్పీకర్ తన విచారణలో ఆయన పార్టీ మారినట్లు బలమైన సాక్ష్యాధారాలు లేవని తేల్చిచెప్పారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమైన సంజయ్ కుమార్‌కు ఇది పెద్ద ఊరటనిచ్చే విషయమే అయినప్పటికీ, నైతికంగా ఇది ఎన్నో ప్రశ్నలను రేకెత్తిస్తోంది. సుప్రీంకోర్టు గడువు సమీపిస్తుండటంతోనే స్పీకర్ కార్యాలయం ఈ నిర్ణయాలను వేగవంతం చేసినట్లు కనిపిస్తోంది. గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రెండు వారాల్లోగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఒకవేళ నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని గట్టిగా హెచ్చరించడంతో, స్పీకర్‌కు వేగంగా నిర్ణయాలు తీసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు నెలల తరబడి సాగిన విచారణలు, ఇప్పుడు సుప్రీంకోర్టు డెడ్ లైన్ పుణ్యమా అని రోజుల వ్యవధిలో ముగిసిపోతుండటం గమనార్హం. ఈ వ్యవహారంలో మరో కీలక నేత కడియం శ్రీహరి పై కూడా త్వరలోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. విచారణ ప్రక్రియ దాదాపు పూర్తి కావడంతో, సంజయ్ కుమార్ విషయంలో అనుసరించిన సాంకేతిక పద్ధతినే ఇక్కడ కూడా పాటించే ఆస్కారం ఉంది. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇప్పటికే స్పీకర్‌కు తన వివరణ ఇచ్చారు. తాను సాంకేతికంగా పార్టీ మారలేదని, కేవలం అనుకోని పరిస్థితుల్లోనే ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నానని ఆయన వాదించారు. దానం నాగేందర్‌పై కూడా అనర్హత వేటు పడకుండా, సాక్ష్యాధారాల లేమి పేరుతో క్లీన్ చిట్ ఇచ్చే అవకాశాలే మెండుగా కనిపిస్తున్నాయి. రాజకీయంగా చూస్తే, సంజయ్ కుమార్ ప్రస్తుతం జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకోకపోయినా, ఆయన కార్యక్రమాలన్నీ ఆ పార్టీ తరపునే సాగుతున్నాయి. ఇటువంటి తరుణంలో స్పీకర్ ఆయనకు క్లీన్ చిట్ ఇవ్వడం విచిత్రంగా అనిపించినా, చట్టసభల నియమ నిబంధనల ప్రకారం సాంకేతిక అంశాలే కీలకం అవుతాయి. పార్టీ కండువా కప్పుకున్న ఫోటోలు లేదా వీడియోలు ప్రాథమిక ఆధారాలుగా మాత్రమే పరిగణించబడతాయి కానీ, అవి పూర్తిస్థాయిలో అనర్హతకు కారణం కావని గత అనుభవాలు చెబుతున్నాయి.

బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు సుప్రీంకోర్టులో తన తదుపరి వ్యూహాన్ని ఎలా అమలు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదన్న అంశంపైనే ఇప్పటివరకు బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తూ వచ్చింది. కానీ ఇప్పుడు స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించేశారు కాబట్టి, ఆ పాత పిటిషన్‌పై విచారణ ముగిసిపోయినట్లే భావించాలి. ఒకవేళ స్పీకర్ ఇచ్చిన క్లీన్ చిట్‌పై బీఆర్ఎస్‌కు అభ్యంతరాలు ఉంటే, ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మళ్ళీ కొత్తగా ఫ్రెష్ పిటిషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఇది మళ్ళీ సుదీర్ఘమైన న్యాయ ప్రక్రియకు దారితీసే అవకాశం ఉంది. ఈ పరిణామాలన్నీ గమనిస్తుంటే, అధికార కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను కాపాడుకోవడంలో సక్సెస్ అయిందనే చెప్పాలి. స్పీకర్ ద్వారా సాంకేతిక కారణాలను సాకుగా చూపిస్తూ, ఒక్కొక్కరినీ ఈ కేసుల నుంచి బయటపడేస్తున్నారు. 10 మంది ఎమ్మెల్యేల విషయంలోనూ దాదాపు ఇదే తరహా తీర్పులు రాబోతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. చట్టసభల స్పీకర్లకు ఉండే విశేషాధికారాలను ఉపయోగించుకుని, ఫిరాయింపుల నిరోధక చట్టం నుంచి ఎలా తప్పించుకోవచ్చో తెలంగాణ రాజకీయాలు మరోసారి నిరూపిస్తున్నాయి.

సుప్రీంకోర్టు తదుపరి విచారణ నాటికి మిగిలిన ఇద్దరు ఎమ్మెల్యేల (కడియం శ్రీహరి, దానం నాగేందర్) కేసులను కూడా క్లోజ్ చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది. అలా చేయడం వల్ల కోర్టు ధిక్కరణ భయం ఉండదు సగ కదా, పార్టీ మార్పు వ్యవహారం కూడా సద్దుమణిగిపోతుంది. అయితే, రాజకీయ నైతికత విషయంలో మాత్రం ప్రజల్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓట్లు ఒక పార్టీకి వేస్తే, గెలిచిన తర్వాత మరో పార్టీలోకి వెళ్లడం.. ఆపై సాంకేతికత పేరుతో తప్పించుకోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని విమర్శకులు వాదిస్తున్నారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో సంజయ్ కుమార్ తన ప్రభావాన్ని చాటుకోవడానికి ఈ క్లీన్ చిట్ బాగా ఉపయోగపడుతుంది. అనర్హత వేటు పడితే తలెత్తే రాజకీయ ఇబ్బందుల నుంచి ఆయనకు విముక్తి లభించింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో కాంగ్రెస్ జెండా పట్టుకుని ప్రచారం చేయడానికి ఆయనకు ఎటువంటి అడ్డంకులు లేవు. అధికార పార్టీకి కూడా ఇది నైతిక బలాన్ని ఇస్తుంది. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేల అనర్హత వార్తలు వస్తే కేడర్ లో అయోమయం నెలకొంటుంది, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ కు ఇది పెద్ద ఎదురుదెబ్బ అనే చెప్పాలి. కోర్టుల ద్వారా ఎమ్మెల్యేలపై వేటు వేయించి, తిరిగి ఉప ఎన్నికలు రావాలని ఆ పార్టీ ఆశించింది. కానీ స్పీకర్ నిర్ణయాలు ఆ పార్టీ ఆశలపై నీళ్లు చల్లాయి. న్యాయ పోరాటంలో సాంకేతిక లోపాలను అధికార పార్టీ చక్కగా వాడుకుంది. ఇప్పుడు బీఆర్ఎస్ ముందున్న ఏకైక మార్గం మళ్లీ కోర్టును ఆశ్రయించడం. కానీ అక్కడ కూడా తీర్పులు రావడానికి ఎంత సమయం పడుతుందో ఎవరూ చెప్పలేరు. అప్పటికి మున్సిపల్ ఎన్నికలు ముగిసిపోవడమే కాకుండా, రాజకీయ పరిస్థితులు మరింత మారే అవకాశం ఉంది.

# మోదీ సైన్యం చేతులు కట్టేశారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

భారత సరిహద్దు భద్రత, మాజీ సైన్యాధిపతి జనరల్ ఎం.ఎం. నరవణె రాసిన పుస్తకం ఇప్పుడు దేశ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ముఖ్యంగా 2020లో లద్దాఖ్ సరిహద్దులో చైనాతో నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన తీరుపై ఈ పుస్తకం అనేక ప్రశ్నలను సంధించింది. ఈ నేపథ్యంలో లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ తన బాధ్యతలను విస్మరించారని, సరిహద్దుల్లో సైన్యం ఒత్తిడిలో ఉన్నప్పుడు నాయకత్వం వహించడంలో విఫలమయ్యారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ పుస్తకాన్ని ప్రధానికి స్వయంగా అందజేసి, అందులోని చేదు నిజాలను ఆయనకు గుర్తు చేస్తానని రాహుల్ మీడియా సాక్షిగా ప్రకటించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నరవణె రాసిన ఈ పుస్తకం లద్దాఖ్ సంక్షోభం సమయంలో ప్రభుత్వం నుంచి లభించిన ప్రతిస్పందనపై స్పష్టమైన అంతర్దృష్టిని కలిగి ఉందని రాహుల్ పేర్కొన్నారు. ఈ పుస్తకం ఉనికిని ప్రభుత్వం, స్పీకర్ లేదా రక్షణ మంత్రి గుర్తించడం లేదని, కానీ దేశ యువత కచ్చితంగా లద్దాఖ్‌లో ఏం జరిగిందో తెలుసుకోవాలని ఆయన కోరారు. భారత దేశంలో ఈ పుస్తక ప్రచురణకు అనుమతి లేకపోవడంతో ఇది విదేశాల్లో అచ్చయ్యిందని, నియంత్రణల ద్వారా నిజాన్ని దాచలేరని రాహుల్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చైనా దురాక్రమణకు పాల్పడుతున్న సమయంలో ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో దేశ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.

ఆ సమయంలోని క్లిష్ట పరిస్థితులను వివరిస్తూ, కైలాష్ రిడ్జ్ ప్రాంతంలోకి చైనా ట్యాంకులు దూసుకొస్తున్నప్పుడు నరవణె రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సంప్రదించారని రాహుల్ వివరించారు. ఆ తర్వాత విదేశాంగ మంత్రి జైశంకర్, ఎన్ఎస్ఏ అజిత్ ధోబాల్‌ను కూడా సంప్రదించినా ఎవరూ తక్షణ నిర్ణయం తీసుకోలేదని ఆయన ఆరోపించారు. చివరకు ప్రధానిని (టాప్) అడిగి చెబుతామనే సమాధానమే వినిపించిందని, ఈ ఆలస్యం దేశ భద్రతను ప్రమాదంలోకి నెట్టిందని విమర్శించారు. చైనా దళాలు భారత భూభాగంలోకి ప్రవేశించినప్పటికీ, పైనుంచి అనుమతి వచ్చే వరకు కాల్పులు జరపకూడదనే నిబంధనలు సైన్యాన్ని ఇబ్బంది పెట్టాయని ఆయన పేర్కొన్నారు.




నరవణె తన పుస్తకంలో తాను "ఒంటరినయ్యాను" అని రాసుకోవడం వెనుక ఉన్న అర్థం, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధాని సరైన దిశానిర్దేశం చేయలేకపోవడమేనని రాహుల్ విశ్లేషించారు. మోదీ తన బాధ్యతల నుండి తప్పుకుని, సైన్యాధిపతికి "మీకు నచ్చింది చేయండి" అని బాధ్యతను వదిలేశారని ఆయన మండిపడ్డారు. దీనివల్ల దేశ జాతీయ భద్రత విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని పార్లమెంట్‌కు వచ్చి దీనిపై సమాధానం చెప్పే ధైర్యం చేయరని, ఒకవేళ ఆయన వస్తే కచ్చితంగా ఈ పుస్తకాన్ని ఆయన చేతిలో పెడతానని రాహుల్ సవాల్ విసిరారు. సరిహద్దు వివాదం కేవలం రాజకీయ అంశం మాత్రమే కాదని, అది దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన విషయమని రాహుల్ వాదిస్తున్నారు. సైన్యం ప్రాణాలకు తెగించి పోరాడుతున్నప్పుడు, రాజకీయ నాయకత్వం సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల దేశం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. నరవణె పుస్తకంలోని విషయాలు బయటకు వస్తే మోదీ ప్రభుత్వం ప్రతిష్ట దెబ్బతింటుందనే భయంతోనే దానిని అణచివేస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా యువత ఈ విషయాలను సోషల్ మీడియా ద్వారా గమనించాలని, దేశ రక్షణ విషయంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని రాహుల్ విజ్ఞప్తి చేశారు.

ప్రధాని మోదీ పార్లమెంట్‌లో లద్దాఖ్ అంశంపై పూర్తి స్థాయి వివరణ ఇవ్వాలని, అప్పుడు జరిగిన ఘటనలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. సరిహద్దుల్లో యథాతథ స్థితి ఉందా లేదా అనే విషయంపై స్పష్టత లేదని, నరవణె పుస్తకం ద్వారా అనేక సత్యాలు వెలుగులోకి వచ్చాయని రాహుల్ పదే పదే గుర్తు చేస్తున్నారు. చైనా ట్యాంకులు భారత సరిహద్దులకు అతి సమీపంలోకి వచ్చినప్పుడు ప్రభుత్వం అనుసరించిన "మౌన వ్రతం" దేశానికి తీరని నష్టం కలిగించిందని విపక్షాలు భావిస్తున్నాయి. దేశానికి జాతీయ భద్రత విషయంలో పారదర్శకత చాలా అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

మరోవైపు పార్లమెంట్ పరిసరాల్లో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు మరింత వేడిని పెంచాయి. కాంగ్రెస్ ఎంపీలతో కలిసి నిరసన తెలుపుతున్న సమయంలో అక్కడి నుంచి వెళ్తున్న కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టును చూసి రాహుల్ గాంధీ "ద్రోహి" అని సంబోధించారు. గతంలో కాంగ్రెస్‌లో ఉండి బీజేపీలోకి వెళ్లిన బిట్టును ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇదిగో ఒక ద్రోహి పక్క నుంచి వెళ్తున్నాడు, ఆయన ముఖం చూడండి" అని రాహుల్ ఎద్దేవా చేయడం సంచలనంగా మారింది. దీనికి తోడు బిట్టుతో కరచాలనం చేసే ప్రయత్నం చేస్తూ, మీరు తిరిగి కాంగ్రెస్‌లోకి వస్తారు అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.అయితే రాహుల్ గాంధీ తీరుపై కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు కూడా అంతే తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ దేశానికి శత్రువు అని, ఆయన విదేశీ శక్తుల అజెండాను అమలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ కరచాలనం చేయడానికి ముందుకు రాగా, బిట్టు దానిని నిరాకరించి తన నిరసనను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎంపీలు ఏదో యుద్ధం గెలిచినట్లుగా పార్లమెంట్ గుమ్మం దగ్గర కూర్చుని నాటకాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ పరిణామాలన్నీ పార్లమెంట్ లోపల మరియు బయట నెలకొన్న ఉద్రిక్త వాతావరణానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. జనరల్ నరవణె పుస్తకం ప్రచురణ మరియు అందులోని సంచలన విషయాలు భారత రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. ఇది కేవలం ఒక పుస్తకం గురించి మాత్రమే కాకుండా, దేశ భద్రత, నాయకత్వ సామర్థ్యం, రాజకీయ విలువలకు సంబంధించిన పోరాటంగా మారింది. రాహుల్ గాంధీ ఈ పుస్తకాన్ని ఒక ఆయుధంగా మలచుకుని ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని చూస్తుండగా, ప్రభుత్వం మాత్రం దీనిని తోసిపుచ్చుతోంది.

# సిట్ విచారణ అంతా డ్రామా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు 'సిట్' విచారణల పర్వం హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఇదంతా కేవలం ప్రజల దృష్టిని మళ్లించేందుకే జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బినామీ కంపెనీల వ్యవహారం బయటపడకుండా ఉండేందుకే ఈ డైవర్షన్ గేమ్ ఆడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న వరుస విచారణల వెనుక అసలు ఉద్దేశం అవినీతిని వెలికి తీయడం కాదు, తన సొంత అక్రమాలను కప్పిపుచ్చుకోవడమేనని కేటీఆర్ బల్లగుద్ది మరీ చెబుతున్నారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలు చూస్తుంటే ప్రభుత్వం ఏదో పెద్ద విషయాన్ని దాచడానికి ప్రయత్నిస్తోందనే అనుమానం కలుగుతోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా కంపెనీకి సంబంధించిన బాగోతం ఇప్పుడు రచ్చకెక్కుతోంది. 2023లోనే దివాలా తీసిన ఈ సంస్థకు సుమారు రూ. 6,000 కోట్ల విలువైన పనులను ప్రభుత్వం ఏ ప్రాతిపదికన అప్పగించిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఒక కంపెనీ ఎన్‌సీఎల్‌టీ పరిధిలో ఉండి, ఆర్థికంగా దెబ్బతిన్న పరిస్థితుల్లో ఉంటే, దానికి వేల కోట్ల రూపాయల టెండర్లు ఎలా ఇస్తారని ఆయన నిలదీశారు. ఇది పక్కాగా బినామీ నెట్‌వర్క్ ద్వారా జరిగిన అవినీతి అని, దీనిపై సుప్రీంకోర్టు కూడా సీరియస్ అయ్యి నోటీసులు జారీ చేసిందని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు వాడిన కారు కూడా ఇదే కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా పేరుతో రిజిస్టర్ అయి ఉండటం గమనార్హం. అంటే సదరు కంపెనీతో ఆయనకు ఉన్న సంబంధం ఈనాటిది కాదని, సీఎం పదవిని అడ్డం పెట్టుకుని తన బినామీలకు మేలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం నియోజకవర్గమైన కొడంగల్‌లోనే ఈ కంపెనీకి భారీగా పనులు కట్టబెట్టడం వెనుక ఉన్న మర్మమేంటో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దివాలా తీసిన కంపెనీ బ్యాంక్ గ్యారెంటీలు ఎలా సమర్పించగలిగింది, ఏ అర్హతతో దానికి పనులు ఇచ్చారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అసలు ఈ సిట్ విచారణలన్నీ అకస్మాత్తుగా తెరపైకి రావడానికి కారణం సుప్రీంకోర్టు అడిగిన ప్రశ్నలేనని కేటీఆర్ విశ్లేషించారు. న్యాయస్థానం నోటీసులు ఇవ్వడంతో ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోందని, ఆ సెగ నుంచి తప్పించుకోవడానికి పాత కేసులను తవ్వి తీస్తూ హడావుడి చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు బినామీ బాగోతం బయటపడుతుంటే, మరోవైపు ప్రజల మైండ్ సెట్ మార్చడానికి దర్యాప్తు సంస్థలను ఆయుధాలుగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఇది కేవలం పక్కదారి పట్టించే చర్యే తప్ప, ఇందులో నిజాయితీ లేదని ఆయన స్పష్టం చేశారు.

సీఎం విదేశీ పర్యటనల చుట్టూ కూడా కేటీఆర్ పలు అనుమానాలను లేవనెత్తారు. దావోస్ సదస్సు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు రోజుల పాటు ఎవరికీ కనిపించకుండా ఎక్కడికి వెళ్లారని ఆయన ప్రశ్నించారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి విదేశాల్లో ఉన్నప్పుడు ప్రోటోకాల్ ప్రకారం సమాచారం ఉండాలని, కానీ సీఎం అదృశ్యం కావడం వెనుక ఏదో రహస్య ఒప్పందాలు ఉన్నాయేమోనని అనుమానం వ్యక్తం చేశారు. ఆ నాలుగు రోజులు ఎక్కడ గడిపారో రాష్ట్ర ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై కూడా కేటీఆర్ ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తర్వాత కూడా వారు ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇది ఒక కామెడీ సీరియల్‌లా మారిందని, రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్‌పై సీఎం ఒత్తిడి తెచ్చి వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, చట్టపరమైన పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని, దీనిపై తాము మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ప్రజల తీర్పును గౌరవించకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడం సిగ్గుచేటని అన్నారు. రాజకీయాల్లో నీతులు చెప్పే రేవంత్ రెడ్డి, ఇప్పుడు తన అధికార దాహం కోసం ఏ గడ్డి తినడానికైనా సిద్ధపడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పాలన గాలికి వదిలేసి, కేవలం విపక్ష నేతలపై కక్షసాధింపు చర్యలకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కేటీఆర్ ఆరోపించారు. అభివృద్ధి పనుల కంటే విచారణల పేరుతో చేసే హడావుడే ఎక్కువగా కనిపిస్తోందని విమర్శించారు. కేవలం ఆరు నెలల కాలంలోనే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, దానిని కప్పిపుచ్చుకోవడానికి 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తన బినామీ కంపెనీలపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపించాలని ఆయన సవాల్ విసిరారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీకి ఇచ్చిన టెండర్ల వెనుక ఉన్న అదృశ్య హస్తం ఎవరిదో అందరికీ తెలుసని కేటీఆర్ అన్నారు. గతంలో రేవంత్ రెడ్డిపై జరిగిన ఐటీ సోదాల్లో కూడా ఈ కంపెనీ ప్రస్తావన వచ్చిందని, ఆయన పెట్టుబడులు కూడా అందులో ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఇంతటి వివాదాస్పద నేపథ్యం ఉన్న సంస్థకు వేల కోట్ల ప్రజా ధనాన్ని ఎలా దోచిపెడతారని ఆయన ప్రశ్నించారు. ఈ అవినీతి వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాలని, లేదంటే ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్ని డ్రామాలు ఆడినా సత్యం దాగదని కేటీఆర్ పేర్కొన్నారు. సిట్ విచారణల పేరుతో ఎన్ని రౌండ్లు తిప్పినా, చివరకు బినామీ బాగోతం బయటపడక తప్పదని ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్

**మొదటిపేజీ తరువాయి**

తాకట్టు పెడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువత ఈ రాజకీయ చదరంగం వెనుక ఉన్న అసలు కుట్రలను గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాంగ్రెస్ అంటేనే హామీల మూటలు, తీరా గెలిచాక చేతులెత్తేయడం అనే విమర్శను ఆయన గట్టిగా వినిపించారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన రుణమాఫీ, రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం వంటి వాగ్దానాలు ఇప్పుడు ఎక్కడ ఉన్నాయని నిలదీశారు. అమాయక ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం, అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి సామాన్యులను వంచించిందని ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తోంది తప్ప, వారి సంక్షేమం పట్ల కాంగ్రెస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న పాలన పారదర్శకతకు ఆమడ దూరంలో ఉందని నితిన్ నబీబ్ విమర్శించారు. అభివృద్ధి పనుల బిల్లుల మంజూరు కావాలన్నా, కొత్త ప్రాజెక్టులు మొదలవ్వాలన్నా 'ఆర్ఆర్ ట్యాక్స్' కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. అవినీతి, కమీషన్ల దందాతో రాష్ట్ర ఖజానాను లూటీ చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాల్సిన సమయం ఆసన్నమైందని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని, అది కేవలం బీజేపీతోనే సాధ్యమవుతుందని ఆయన గట్టిగా విశ్వసించారు. తెలంగాణ అభివృద్ధి పట్ల కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఆయన ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్రంలో రైల్వే వ్యవస్థ ఆధునీకరణ కోసం ఏకంగా రూ. 5,400 కోట్లకు పైగా నిధులను కేంద్రం కేటాయించిందని గుర్తుచేశారు. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు మంజూరు చేయడం రాష్ట్ర రవాణా రంగంలో విప్లవాత్మక మార్పుగా ఆయన అభివర్ణించారు. మౌలిక సదుపాయాల కల్పనలో కేంద్రం ఎక్కడా వెనకడుగు వేయకుండా, రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఆయన గణాంకాలతో సహా వివరించారు.




పారిశ్రామికాభివృద్ధి విషయంలో కూడా తెలంగాణకు కేంద్రం అండగా నిలుస్తోంది. రాష్ట్రంలో రెండు భారీ పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోందని, దీనివల్ల వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. కేవలం మాటలు చెప్పడం కాకుండా, క్షేత్రస్థాయిలో మార్పు తెచ్చేందుకు మోదీ ప్రభుత్వం యూరోపియన్ యూనియన్‌తో సహా ప్రపంచ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటోందని తెలిపారు. భారత ప్రతిష్టను ప్రపంచ వేదికపై నిలబెట్టిన మోదీ నాయకత్వం పట్ల ప్రజల్లో ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక వర్గాన్ని సంతృప్తి పరచడమే లక్ష్యంగా పెట్టుకుందని నితిన్ నబీబ్ విమర్శించారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు పడుతున్న ఆరాటం రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతమని హెచ్చరించారు. బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేస్తూ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధుల్లో కోత విధిస్తూ, ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. సమాజంలోని అన్ని వర్గాలను సమానంగా చూడాల్సిన ప్రభుత్వం, పక్షపాత ధోరణితో వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి చేటని ఆయన అన్నారు.

వక్ఫ్ బోర్డును బలోపేతం చేసే పేరుతో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఒక వర్గానికి అనవసర ప్రాధాన్యత ఇస్తూ, మెజారిటీ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా, పవిత్రమైన ఆలయ భూములు ఆక్రమణకు గురవుతున్నా ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. హిందువుల మనోభావాలను కించపరిచే చర్యలను ఇకపై ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని నితిన్ నబీబ్ స్పష్టం చేశారు. మన సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కాంగ్రెస్ తన రాజకీయ లబ్ధి కోసం ధర్మాన్ని కించపరచాలని చూస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాజకీయాలు అంటే అధికారం కోసం చేసే విన్యాసాలు కాదని, అవి సమాజ హితం కోసం చేసే సేవ అని ఆయన హితవు పలికారు. ధర్మ రక్షణే బీజేపీ ఏకైక అజెండా అని ఆయన పునరుద్ఘాటించారు.

ఈ సమ్మేళనంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కూడా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టారు. రాష్ట్రంలోని ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు కలిసికట్టుగా పోరాడి తెలంగాణలో బీజేపీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూడా మార్పును కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో కచ్చితంగా తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధమైన, అవినీతి రహిత పాలనను అందిస్తామని నేతలు హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం , భావి తరాల భవిష్యత్తు కోసం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నితిన్ నబీబ్ ప్రజలకు విన్నవించారు. పాతకాలపు ఓటు బ్యాంకు రాజకీయాలకు కాలం చెల్లిందని, ఇప్పుడు కావాల్సింది కేవలం 'వికాసం' మాత్రమేనని ఆయన అన్నారు. మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు. తెలంగాణ గడ్డపై నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పే వరకు విశ్రమించవద్దని ఆయన పిలుపునిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# హెచ్ఐవీ డెంజర్ బెల్స్




**మొదటిపేజీ తరువాయి**

ఒకవేళ వైరస్ సోకిందని తెలిసినా, చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం, ఆర్థిక ఇబ్బందులు వారిని చికిత్సకు దూరం చేస్తున్నాయి. ఫలితంగా శరీరంలో రోగనిరోధక శక్తి పడిపోయి చిన్న చిన్న ఇన్ఫెక్షన్లకే బాధితులు బలి అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త కేసులను అరికట్టడంలో అగ్రస్థానంలో ఉన్నామని చెబుతున్నా, ఇప్పటికే ఉన్న బాధితుల ప్రాణాలు కాపాడటంలో మాత్రం వెనుకబడి ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణలోనూ పరిస్థితి ఏమీ మెరుగ్గా లేదు. ఇక్కడ 11,498 మరణాలు సంభవించడం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ వంటి నగరాల్లో ఏఆర్‌టీ సెంటర్లు, కౌన్సెలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉన్నప్పటికీ, మారుమూల జిల్లాల్లో పరిస్థితి భిన్నంగా ఉంది. వైరస్ సోకిన విషయాన్ని గుర్తించడంలో జాప్యం జరగడం వల్ల వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రికి చేరుతున్నారు. అప్పటికే కాలం మించిపోవడంతో మరణాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా యువతలో ఈ వైరస్ వ్యాప్తి పెరుగుతుండటం మరో పెద్ద సవాలుగా మారింది. సురక్షితం కాని లైంగిక అలవాట్లు, మాదకద్రవ్యాల వాడకం యువతను ఈ మహమ్మారి ఊబిలోకి నెడుతున్నాయి.

హెచ్ఐవీ బాధితులు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య 'సామాజిక వివక్ష'. నేటికీ గ్రామాల్లో ఎయిడ్స్ అంటే ఒక శాపంలా, పాపంగా చూసే ధోరణి పోలేదు. సమాజం ఏమనుకుంటుందో అన్న భయంతో చాలామంది పరీక్షలు చేయించుకోవడానికి వెనుకాడుతున్నారు. వ్యాధి బయటపడితే వెలివేస్తారన్న భయంతో చికిత్సను దాచిపెడుతున్నారు. ఈ రహస్య ప్రయాణమే చివరకు మరణానికి దారితీస్తోంది. వైద్య సేవలు అందుబాటులో ఉన్నా, వాటిని బాధితుల దగ్గరకు చేర్చడంలో అవగాహన లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వాలు కేవలం గోడల మీద పోస్టర్లు అంటించడంతో సరిపెట్టకుండా, ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను తొలగించేలా క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన అవసరం ఉంది. ఆధునిక జీవనశైలి కూడా హెచ్ఐవీ వ్యాప్తికి పరోక్షంగా కారణమవుతోంది. విచ్చలవిడితనం, అవగాహన లేని డేటింగ్ యాప్స్ వాడకం వల్ల యువత రిస్క్ జోన్ లోకి వెళ్తున్నారు. ఐటీ కారిడార్లలో పని చేసే ఉద్యోగుల్లో కూడా కేసులు పెరుగుతున్నాయని ఇటీవల నాకో హెచ్చరించింది. డ్రగ్స్ కోసం ఒకే సిరంజిని వాడుకోవడం వల్ల కూడా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తోంది. గడిచిన నాలుగేళ్లలో సంభవించిన మరణాల్లో గణనీయమైన శాతం యువత ఉండటం మన భవిష్యత్ తరాల ఆరోగ్యంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయని సూచిస్తోంది. విద్యాసంస్థల్లో లైంగిక విద్యపై అవగాహన కల్పించడం ఇప్పుడు అత్యవసరమైంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థలో కూడా కొన్ని లొసుగులు ఉన్నాయి. ఏఆర్‌టీ కేంద్రాలలో మందుల కొరత లేదని అధికారులు చెబుతున్నా, మారుమూల ప్రాంతాల్లోని బాధితులు ఆ మందులను క్రమం తప్పకుండా పొందుతున్నారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఏఆర్‌టీ చికిత్స అనేది జీవితాంతం వాడాల్సినది. ఒక్క రోజు మందు వాడకపోయినా వైరస్ మళ్ళీ పుంజుకుంటుంది. కానీ గ్రామాల్లో రవాణా సౌకర్యాలు లేక, ఆర్థిక స్థోమత సరిపోక చాలామంది చికిత్సను మధ్యలోనే వదిలేస్తున్నారు. దీనివల్ల వైరస్ డ్రగ్‌రెసిస్టెన్స్ గా మారి ప్రాణాలు తీస్తోంది. దీన్ని అరికట్టాలంటే మొబైల్ టెస్టింగ్ యూనిట్లను, మందుల పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా '959595' లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి. అంటే 95 శాతం బాధితులను గుర్తించడం, వారికి చికిత్స అందించడం, వైరస్ లోడ్ ను అదుపులో ఉంచడం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఈ లక్ష్యానికి చేరువవుతున్నాయని చెబుతున్నా, మరణాల సంఖ్య మాత్రం భిన్నమైన కథను చెబుతోంది. గణాంకాల కంటే ప్రాణాలకు విలువ ఇచ్చినప్పుడే నిజమైన విజయం లభిస్తుంది. ఉచిత టెస్టింగ్ సదుపాయాలను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచాలి. స్టిగ్మాను తగ్గించడానికి సెలబ్రిటీలతో కాకుండా, బాధితులతోనే అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. వైద్య సేవల ఆలస్యం మరణాలకు ప్రధాన హేతువు. క్షయ వంటి వ్యాధులు సోకినప్పుడు హెచ్ఐవీ బాధితుల పరిస్థితి మరింత విషమిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో టీబీ, హెచ్ఐవీ రెండూ సోకిన బాధితులే ఎక్కువగా మరణిస్తున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు శత్రువులు ఒకేసారి శరీరంపై దాడి చేస్తే రక్షించుకోవడం కష్టం. అందుకే హెచ్ఐవీ బాధితులకు ఇతర ఇన్ఫెక్షన్లు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రామాల్లో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా ప్రతి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను తీసుకురావాలి. అప్పుడే మరణాలను గణనీయంగా తగ్గించడం సాధ్యమవుతుంది. మన రాష్ట్రాల్లో రాజకీయ సంక్షోభాలు, ఎన్నికల హడావుడిలో ప్రజారోగ్యం గాలికి మారుతోంది. ఆరోగ్య శాఖ బడ్జెట్ లో హెచ్ఐవీ నివారణకు కేటాయింపులు పెంచాలి. కేవలం కేంద్రం ఇచ్చే నిధుల మీద ఆధారపడకుండా రాష్ట్ర ప్రభుత్వాలు సొంతంగా నిధులు కేటాయించి బాధితులకు పౌష్టికాహారం, ఆర్థిక భరోసా కల్పించాలి. ప్రస్తుతం ఇస్తున్న పింఛన్లు బాధితులకు కొంత ఊరటనిస్తున్నా, అది వారి కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదు. బాధితుల పిల్లలకు ఉచిత విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత కల్పిస్తే వారు సమాజంలో గౌరవంగా జీవించగలరు. నిజానికి హెచ్ఐవీ అనేది ప్రాణాంతక వ్యాధి కాదు, అది ఒక జీవనశైలి సమస్య మాత్రమే అనే అవగాహన ప్రతి ఒక్కరిలో కలగాలి.

## మహిళా పోలీసులకు ఎస్పీ అఖిల్ మహాజన్ అదిరిపోయే గిఫ్ట్



**అదిలాబాద్, విశాలభారతి:** ఆదిలాబాద్ జిల్లాలో మహిళల భద్రత, రక్షణకు తాము అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ స్పష్టం చేశారు. బుధవారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన, మహిళా పోలీసు సిబ్బంది సౌకర్యార్థం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన విశ్రాంతి గదిని ఒక మహిళా కానిస్టేబుల్‌తో రిబ్బన్ కట్ చేయించి శాస్త్రోక్తంగా ప్రారంభించారు. మహిళా సిబ్బందితో పాటు పురుష సిబ్బంది కోసం కూడా ప్రత్యేక విశ్రాంతి గదిని సీఐ బండారి రాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. షీ టీమ్స్ ద్వారా మహిళలకు 24 గంటల రక్షణ కల్పిస్తున్నామని, 'పోలీసు అక్క' కార్యక్రమం ద్వారా చిన్నారులకు మరింత చేరువవుతున్నామని తెలిపారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించిన ఎస్పీ, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి సత్వరమే కోర్టుల్లో చార్జిషీట్లు దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్ఐ రమేష్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు ఏకగ్రీవం ఎన్నిక అక్రమంటూ ధర్నా

- **ఓటు హక్కు కల్పించకపోతే మేమంతా చచ్చినట్టే**
- **17వ వార్డు కాలనీవాసులు**



**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు ఏకగ్రీవ ఎన్నికపై తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.కాంగ్రెస్ అభ్యర్థి చింతల ఉమామహేశ్వరి ఏకగ్రీవ ఎన్నిక అక్రమమని ఆరోపిస్తూ కాలనీవాసులు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. వార్డులో 1430 మంది ఓటర్లు ఉన్నప్పటికీ తమకు ఓటు హక్కు లేకుండా ఏకగ్రీవం ప్రకటించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆందోళనకారులు వాపోయారు. ఏకగ్రీవ ఎన్నికను వెంటనే రద్దుచేసి, వార్డులో యధావిధిగా ఎన్నికలు నిర్వహించి తమకు ఓటు హక్కు కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఓటు హక్కు కల్పించకపోతే 'మేమంతా చనిపోయినట్టేనని..ఇందుకోసం మా అందరికీ మరణ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వండి' అంటూ కాలనీవాసులు భీష్మించుకు కూర్చోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.మున్సిపల్ కార్యాలయం వద్దకు కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

## నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి నా బాధ్యత

- **శ్రీ కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు.. చింతల దామోదర్ రెడ్డి విజయలక్ష్మి**



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని 14 వ వార్డులో అవార్డు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చంద్ర సాయిలు విజయలక్ష్మి శ్రీ కంఠమహేశ్వర స్వామికి ఆ కాలనీ వాసులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం ప్రచారం ప్రారంభించారు.గడప గడపకు వార్డు ప్రజలు కుంకుమ పెట్టి,హారతులు పడుతూ స్వాగతం పలికారు.తదనంతరం కౌన్సిలర్ అభ్యర్థి చింతల దామోదర్ రెడ్డి విజయలక్ష్మి మాట్లాడుతూ 14వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి నా బాధ్యతగా తీసుకుంటానని తెలిపారు. వార్డు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్య నా సమస్యగా భావిస్తూ పరిష్కారానికి కృషి చేస్తానని, ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మిత్రపక్షం సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న వార్డు ప్రజలు మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వేడుకున్నారు.

## అడుగడుగునా జనం బ్రహ్మరథం

- **కులదైవం రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు**
- **13వ వార్డులో వాణి విప్లగౌడ్ ప్రచార జోరు**



**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీలోని 13వ వార్డులో బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్

వారి కులదైవమైన ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకొని పెద్ద సంఖ్యలో మహిళలతో పార్టీ శ్రేణులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు అడుగడుగునా మంగళారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వాణి విప్లగౌడ్ మాట్లాడుతూ చేతి గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కారచాలన చేస్తూ కోరారు. వార్డు అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.వార్డు ప్రజల కోసం పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తానని వార్డు ప్రజలకు ఆమె హామీ ఇచ్చారు.నాకు ఒక్క అవకాశం ఇవ్వండి నిరంతరం మీకు రుణపడి ఉంటా అని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## నేషనల్ లెవల్ టెక్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ




**విశాలభారతి, హైదరాబాద్:** గండిపేటలోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) లో జాతీయ స్థాయి సాంకేతికోత్సవం "సుధీ 2026 - టెకియన్" సందడి మొదలైంది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు, ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వేడుకకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. "ఆవిష్కరణ సాంకేతికతకు అనుగుణంగా" అనే థీమ్‌తో ఫిబ్రవరి 17, 18 తేదీల్లో ఈ కార్యక్రమం జరగనుంది. విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను, వినూత్న ఆలోచనలను ప్రదర్శించడానికి ఈ ఉత్సవం గొప్ప వేదికగా నిలవనుంది. ఇందులో పోస్టర్ ప్రజెంటేషన్, ఐడియాథాన్, కోడ్ సైఫర్, సౌండ్ ఇంజినీరింగ్ వంటి ఆసక్తికరమైన పోటీలు నిర్వహించనున్నారు. ఎంసీఏ విభాగ అధ్యాపకులు పి. కృష్ణ ప్రసాద్, బి. శ్రీనివాస ఎస్. పి. కుమార్ దీనిని సమన్వయం చేస్తుండగా, విద్యార్థి సమన్వయకర్తలు ఆదెప్ అజయ్, కైపు తేజస్వి సహకరిస్తున్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించగా, కళాశాల యాజమాన్యం నిర్వాహక బృందానికి శుభాకాంక్షలు తెలియజేసింది.

# అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ**



**విశాలభారతి, ఎన్ టిపిసి:** అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో ఎన్ టి పి సి , పి టి ఎస్ లోని కాకతీయ కళ్యాణ మండపంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్ అభ్యర్థులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ హ్యాండ్ బుక్ లో పేర్కొన్న నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. సందేహాల నివృత్తి కోసం అభ్యర్థులు రిటర్నింగ్ అధికారులను, రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఎలెక్షన్ సెల్ ను సంప్రదించవచ్చని అన్నారు. ప్రచారంలో ఉపయోగించే వాహనాలకు నగర పాలక సంస్థ నుండి అనుమతి పొందాలని అన్నారు. ఈ అనుమతి పత్రాన్ని వాహనంపై ప్రదర్శించాలని అన్నారు. ఎన్నికల వ్యయ పరిమితి రూ 1.50 లక్షలకు మించరాదని అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన రేట్ల ప్రకారం అభ్యర్థి వ్యయం లెక్క కట్టడం జరుగుతుందని అన్నారు.

ఎ . సి .పి . ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరగడానికి అభ్యర్థులు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని కోరారు .మైకులు / లౌడ్ స్పీకర్ లు ఉపయోగించుకోవడానికి అనుమతి కోసం మీ సేవా కేంద్రాల్లో ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ర్యాలీ లపై కూడా పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని అన్నారు. నిర్ణీత వేళల్లో నే ప్రచారం చేయాలని అన్నారు. డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తనిఖీలు నిర్వహించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు కూడా గస్తీ తిరుగుతున్నాయని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే నగర పాలక సంస్థ కార్యాలయం కు సమాచారం ఇవ్వాలని అన్నారు. శిక్షకులు స్వరూప్ చంద్ , శ్రీనివాస్ లు అభ్యర్థులు అనురించాల్సిన ప్రవర్తన నియమావళి పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వడంలో పాటు అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు పద్మజా రాణి , వ్యయ పరిశీలకులు సుజాత , కృష్ణ మోహన్ , రవి బాబు , నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వేంకటేశ్వర్లు , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ సి ఐ లు ఇంద్రసేనా రెడ్డి , ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ఎంహెచ్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జ్‌గా డాక్టర్ మొహమ్మద్ గఫ్ఫార్



- **డాక్టర్ గఫ్ఫార్ గారికి శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు**
- **మైనార్టీ హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ**

**పరిగి, విశాలభారతి:** వికారాబాద్ జిల్లా టీఎస్ఎంహెచ్పీఎస్ ఇంచార్జ్‌గా డాక్టర్ మొహమ్మద్ గఫ్ఫార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పరిగి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, జిల్లా ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ గఫ్ఫార్ మైనార్టీల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహాబ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ వసీమ్ నేతృత్వంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. మొహమ్మద్ వసీమ్ మాట్లాడుతూ మైనార్టీల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే వారికి సమితిలో తగిన గుర్తింపు ఉంటుందని, మొహమ్మద్ గఫ్ఫార్ నియామకం వికారాబాద్ జిల్లాలో సమితి బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం అందరం ఐక్యంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మొహమ్మద్ ముస్తఫా, జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్ గఫ్ఫార్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కన్వీనర్‌గా జల్కె పాండురంగ్ రెండోసారి ఎన్నిక



**ఆదిలాబాద్ , విశాలభారతి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా జల్కె పాండురంగ్‌ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో జల్కె పాండురంగ్ పేరును ప్రతిపాదించగా, హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. గత కాలంలో మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో, ప్రజా సమస్యలపై పోరాటం చేయడంలో ఆయన పోషించిన కీలక పాత్రను గుర్తించి మరోసారి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్ జల్కె పాండురంగ్ మాట్లాడుతూ, తనపై మరోసారి నమ్మకం ఉంచిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతానని తెలిపారు. కార్యకర్తలందరినీ కలుపుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, జల్కె పాండురంగ్ నాయకత్వంలో పార్టీకి మండలంలో మంచి ప్రజాదరణ లభించిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను రాజ్యాధికారానికి దూరం చేస్తున్న మోడీ ప్రభుత్వం



- **జనగణనలోనే కులగణన చేయాలి**
- **కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**

**ఆదిలాబాద్, విశాలభారతి:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బీసీ ప్రధానమంత్రి అని చెబుతూ బీసీలను రాజ్యాధికారానికి దూరం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి విమర్శించారు.బోథ్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 30 2025న కేంద్ర కేబినెట్ జనగణన లోనే కులగణన నిర్వహిస్తామని చెప్పి జనవరి 22న కేవలం జనగణన కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కులగణన జరిపి దేశానికే రోల్ మోడల్ గా నిల్చమని, కులాల వారిగా వాటాలు తేల్చి రాజకీయ రిజర్వేషన్లు కూడా కల్పించామని పేర్కొన్నారు.జనగణలో కేవలం ఎస్సీ ఎస్టీల జనగణ మాత్రమే చేస్తున్నారని అన్ని కులాలు, ఉప కులాల వారిగా నిర్ధారించి బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ ఫలాలు, ప్రత్యేక రాయితిలు కల్పించే అవకాశం ఉంటుందని మేమెంతో మాకంతా నినాదాన్ని తుంగలో తొక్కి దొడ్డి దారిలో రాజ్యాధికారానికి దూరం చేస్తుందని విమర్శించారు.రాష్ట్రంలోని బీసీ సంఘాలు బిజెపి ఎంపీలపై ఒత్తిడి పెంచి పార్లమెంట్లో చర్చ జరిపించే విధంగా ఒత్తిడిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అందూర్ గ్రామ సర్పంచ్ పెందూర్ పృథ్వీరాజ్, నక్కలవాడ గ్రామ సర్పంచ్ అడప నవీన్ కుమార్, దన్నూర్ సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి, కుచలాపూర్ ఉపసర్పంచ్ సుద్దుల అరుణ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, పన్నాల చమేందర్ రెడ్డి, కోలా ప్రశాంత్, తరుణ్, యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు ఉమేష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఎస్కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



**వికారాబాద్ జిల్లా, విశాలభారతి:** మర్పల్లి మండల పరిధిలోని కోట్ మర్పల్లి గ్రామానికి చెందిన కమ్మరి అమృతమ్మ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణవార్త గ్రామంలో విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి గారు మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అమృతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అంత్యక్రియల నిర్వహణకు తోడ్పాటుగా ట్రస్ట్ తరపున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక సర్పంచ్ మల్లారెడ్డి గ్రామస్తులతో కలిసి మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్కే ఆర్ ట్రస్ట్ తరపున పంపిన నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధలో ఉన్న కుటుంబానికి ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి, గ్రామ పెద్దలు, పలువురు గ్రామస్తులు పాల్గొని మృతురాలి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

## రైతుల సౌకర్యార్థం రహదారి పరిశీలన



**కరకగూడెం, విశాలభారతి:** కరకగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని వైకుంఠధామం నుంచి మైసమ్మ చెట్టు పక్కగా ఉన్న రహదారి రైతుల రాకపోకలకు అనుకూలంగా లేకపోవడంతో, ఈరోజు మన అభిమాన నాయకులు గౌరవ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎన్నారైజి గ్రామ పెద్దలు కొంపెల్లి పెద్ద రామలింగం ,జలగం వెంకన్న ,స్తానిక రైతులతో కలిసి ఆ రహదారిని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరడం జరిగింది.

## ఖమ్మం ఎంపీ వద్దిరాజు వాహనం తనిఖీ



**పాల్వంచ, విశాలభారతి:** భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ,ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బుధవారం పాల్వంచలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆపి అధికారులు సున్నంగా తనిఖీ నిర్వహించారు.ఎన్నికల నిబంధనలు అమలులో భాగంగా నిర్వహిస్తున్న ఈ తనిఖీలకు ఎంపీ పూర్తి స్థాయిలో సహకరించారు. ఎన్నికల నిబంధనలప్రకారం అధికారులు తమ విధులను నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కెమికల్ తాగి వ్యక్తి మృతి



**చౌటుప్పల్, విశాలభారతి:** వాటర్ బాటిల్ అనుకొని కెమికల్ సేవించి వ్యక్తి మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామానికి చెందిన గుడ్డేటి రవి (43) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కెమికల్ సేవించి మృతి చెందాడు. ఖాళీగా ఉన్న సమయంలో మండల పరిధిలోని ఎల్లగిరి గ్రామంలోని కోళ్ల ఫారం షెడ్ లో రాత్రి డ్యూటీకి వెళ్లే రవి.మంగళవారం రాత్రి కూడా విధులకు హాజరయ్యాడు. బుధవారం తెల్లవారుజామున నిద్రలేచి వాటర్ బాటిల్ అనుకొని సర్మోలిన్ అనే కెమికల్ ద్రావణాన్ని పొరపాటున సేవించాడు. కొద్దిసేపటికి తీవ్ర కడుపు మంటగా ఉందని చెప్పడంతో అక్కడ ఉన్న సహోద్యోగులు అతడిని వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆస్పత్రికి రిఫర్ చేయగా,చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే రవి తుదిశ్వాస విడిచాడు.ఈ ఘటనపై మృతుడి అన్న కొడుకు గుడ్డేటి లవ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణ మాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 39 వ డివిజన్ ప్రచారంలో దూసుకుపోతున్న తిప్పరపు మానస



**విశాలభారతి, గోదావరిఖని:** రామగుండం నగర పాలక సంస్థ 39వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారం లో దూసుకుపోతున్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, సతీమణి మనాలి ఠాకూర్ బుధవారం విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిప్పరపు మానస కి మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ మానస నా చెల్లి అని తను కూడా కాంగ్రెస్ బాటలోనే నడవబోతుంది 39వ డివిజన్ ప్రజలు మానసను దీవించాలని. మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యురాలు లాగా మమ్మల్ని ఎలాగైతే హక్కున చేర్చుకున్నారో అలాగే తిప్పరపు మానసను కూడా మీరందరూ తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తిప్పరపు మానస నా బిడ్డ లాంటిది అని 39 వ డివిజన్ అభివృద్ధి కొరకు తిప్పరపు మానస తప్పకుండా పని చేస్తుంది అని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా పైలెట్ రోహిత్ రెడ్డి ప్రచారం

- బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి
- ఓటర్లను కోరిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



తాండూరు, విశాల భారతి: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాండూరు మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొట్రిక నాగలక్ష్మికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారు ఈరోజు వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా పనిచేసి భారీ మెజారిటీతో కొట్రిక నాగలక్ష్మి గారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్ కొట్రిక విజయలక్ష్మి గారి అనుభవం వార్డు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నాగలక్ష్మి గారిని కౌన్సిలర్‌గా గెలిపిస్తే 24వ వార్డు మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డులోని పలువురు ముఖ్య వ్యక్తుల నివాసాలకు వెళ్లి, కొట్రిక నాగలక్ష్మి గారికి అవకాశం ఇచ్చి గెలిపించాలని స్థానికులను కోరారు.

## కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్‌కు రూ.4 లక్షల విరాళం



**రాజేంద్రనగర్, విశాలభారతి :** జిహెచ్ఎంసి 123వ డివిజన్ హైదర్షాకోట్ పరిధిలోని కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్‌కు లక్ష్మీ బాయి రూ.4,00,000 విరాళంగా అందజేశారు. ట్రస్ట్‌లో జరుగుతున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయంగా ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేయడం జరిగింది. గతంలో లక్ష్మీ బాయి అక్క కూతురు లావణ్య బాయి అమెరికా నుండి వచ్చిన సందర్భంగా కస్తూర్బా ట్రస్ట్‌ను సందర్శించి, అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా ట్రస్ట్ సేవలకు సహకరించాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందజేశారు. ఈ చెక్కును మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి సమక్షంలో ట్రస్ట్ నిర్వాహకులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు శ్రీ రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అండగా 'అమ్మ ఒడి'

- జిల్లాలో ఎనిమిది 102 అమ్మ ఒడి అంబులెన్స్ల సేవలు
- గర్భిణులు, బాలింతలకు ఉచిత రవాణా



**మర్పల్లి, విశాలభారతి :** గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు సకాలంలో మెరుగైన వైద్య సేవలు పొందాలంటే రవాణా ప్రధాన సమస్యగా మారుతోంది. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం గర్భిణులను ప్రభుత్వ ఆస్పత్రులకు సురక్షితంగా చేర్చేందుకు, ప్రసవానంతరం బాలింతలను ఇంటికి తీసుకెళ్లేందుకు 102 'అమ్మ ఒడి' అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. వికారాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఎనిమిది 102 అమ్మ ఒడి అంబులెన్స్లు పనిచేస్తూ గర్భిణులు, బాలింతలకు ఉచిత రవాణా సేవలు అందిస్తున్నాయి. ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా, వ్యయభారం లేకుండా అంబులెన్స్ల ద్వారానే సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవించే వరకు, అలాగే ప్రసవానంతరం బాలింతలను ఇంటి నుంచి ఆస్పత్రికి, ఆస్పత్రి నుంచి ఇంటికి 102 అంబులెన్స్ ద్వారా సిబ్బంది సురక్షితంగా చేరవేస్తున్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకునేలా నెలనెలా ఆస్పత్రులకు తీసుకువచ్చే చర్యలు చేపడుతున్నారు.

## హైదర్‌గూడ డివిజన్‌లో వరల్డ్ క్యాన్సర్ డే అవగాహన ర్యాలీ




**రాజేంద్రనగర్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్‌గూడ డివిజన్‌లో వరల్డ్ క్యాన్సర్ డేను పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు, రాజకీయ నాయకులు, సామాన్య ప్రజలు కలిసి ర్యాలీ నిర్వహించి క్యాన్సర్‌పై అవగాహన సందేశాలను ప్రజలకు చేరవేశారు. క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గుట్కా, పొగాకు, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే ఎవరికైనా క్యాన్సర్ వచ్చినా భయపడాల్సిన అవసరం లేదని, సరైన వైద్య చికిత్స తీసుకుంటే ధైర్యంగా జీవించవచ్చని తెలిపారు. డాక్టర్లు మాట్లాడుతూ క్యాన్సర్ నివారణకు రోజూ ఉదయం వ్యాయామం చేయడం, పోషకాహారం తీసుకోవడం, యోగా, ధ్యానం వంటి అలవాట్లు పాటించడం ఎంతో అవసరమన్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న వారు మనోధైర్యంతో ముందుకు సాగాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వైద్యులను సంప్రదించి పూర్తి వైద్యం తీసుకోవాలని డాక్టర్లు సూచించారు.

## మారుతున్న పోలీస్ స్టేషన్ల రూపురేఖలు

- కొత్త బాసు రాకతో మారుతున్న కీసర పీఎస్ వాతావరణం



**కీసర,విశాలభారతి :** కీసర పోలీస్ స్టేషన్ ఆవరణలో శరవేగంగా మార్పులు చేర్పులు చేస్తున్న కీసర పోలీసులు. ఇటీవల రాచకొండ కమిషనరేట్ తొలగించి మల్కాజిగిరి కమిషనరేట్ గా మార్చిన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం అందరికి తెలిసిందే.మల్కాజిగిరి కొత్త కమీషనర్ గా అవినాష్ మహంతినీ నియమించిన రాష్ట్ర ప్రభుత్వం.అవినాష్ మహంతి అంటే చాలు పోలీసుల్లో ఓపక్క భయం అలాగే బాధ్యత గౌరవం ఉంది.ఈ సంధర్భంగా మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో ఉన్న పలు పోలీస్ స్టేషన్లను సందర్శిస్తున్న కొత్త సిపి అవినాష్ మహంతి.ఈ సంధర్భంగా కీసర పోలీస్ స్టేషన్ ఆవరణలో చుట్టూ పక్కల ఉన్న చెత్త చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయించారు.పోలీస్ స్టేషన్ కి వచ్చే విజిటర్స్ వాహనాల పార్కింగ్ అలాగే పోలీస్ స్టేషన్లో పని చేసే తోటి ఉద్యోగస్తుల వాహనాలకు సైతం పార్కింగ్ షేడ్స్ ఏర్పాటు చేస్తున్న కీసర సి ఐ ఆంజనేయులు.ఇన్ని రోజులుగా లేని మార్పు ఒక్కసారిగా వచ్చింది అంటే మల్కాజిగిరి కమిషనర్ కొత్త సిపి అవినాష్ మహంతి రావడమే కారణం అని పోలీసు స్టేషన్ కి వచ్చిన ప్రజలు అనుకుంటున్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ ఈ విధంగా ఉంటే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



**నిజామాబాద్ , విశాలభారతి:** మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష జరిపారు. నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ ఏర్పాట్ల గురించి కమిషనర్ దిలీప్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ ముద్రణ గురించి ఆరా తీశారు. గోప్యతను పాటిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ముద్రణ జరిపించాలని, పోలీసు భద్రత మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించి జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తయిన మీదట వివరాలు ఎక్కడ కూడా బయటకు వెల్లడి కాకుండా చూడాలని, ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ముద్రణ అనంతరం సాఫ్ట్ కాపీలను పూర్తిస్థాయిలో హార్డ్ డిస్క్ నుండి కూడా తొలగించేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల సంఘం క్రిమినల్ చర్యలు చేపడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని బ్యాలెట్ పత్రాల ముద్రణ విషయంలో ఎంతో అప్రమత్తతో వ్యవహరించాలని అన్నారు. కాగా, పోలింగ్ కేంద్రాలలో కనీస సదుపాయాలను మరోమారు క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు అదనంగా పోలింగ్ సిబ్బందిని కేటాయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ముగిసిన వెంటనే గట్టి బందోబస్తు మధ్యన బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ సెంటర్ కు తరలించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారమే ప్రచారం



**తిరుమలగిరి, విశాలభారతి:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట డీఎస్పీ , ప్రసన్న కుమార్, నాగారం సీఐ నాగేశ్వర్ రావు,మున్సిపల్ కమిషనర్ ఎంసిసిఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాల ఆధ్వర్యంలో పోటీలో ఉన్న కౌన్సిలర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు పాటించాల్సిన ఎన్నికల నియమావళిపై స్పష్టమైన సూచనలు చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, కులమతాల పేరుతో ఓట్లు అడగడం వంటివి నిషేధమని తెలిపారు. ఎన్నికల ఖర్చు ప్రతి అభ్యర్థి తన ఎన్నికల ఖర్చును నిర్ణీత పరిమితికి లోబడి ఉంచుకోవాలని, ఖర్చులకు సంబంధించిన రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. శాంతిభద్రతలు ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు ప్రచార వాహనాలకు, మైకు సెట్లకు మరియు బహిరంగ సభలకు సంబంధించి ముందస్తుగా అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిఘా బృందాలు అక్రమ నగదు రవాణా, మద్యం పంపిణీని అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతాయని వివరించారు.

## పారదర్శక పరిపాలన దిశగా మరో అడుగు


- ఆర్టీఐ సాధన కమిటీ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవం



**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** పారదర్శకమైన, బాధ్యతాయుత పరిపాలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని హైదరాబాద్ మీర్‌పేటలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమాచార కమిషనర్ దేశాల భూపాల్‌తో పాటు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ.. పాలనలో పారదర్శకత,జవాబుదారీతనం పెంచేందుకే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్టర్‌ను తప్పనిసరిగా ప్రదర్శించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం పౌరులకు అధికార వ్యవస్థపై ప్రశ్నించే హక్కును కల్పిస్తూ, ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరుస్తోందని అన్నారు.ప్రస్తుతం అనేక ఆర్టీఐ దరఖాస్తులు, అప్పీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల వారీగా పర్యటనలు చేపడుతున్నామని దేశాల భూపాల్ వెల్లడించారు.పారదర్శక పాలన సాధనలో ఈ చట్టం కీలకమైన ఆయుధమని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సదుద్దేశంతో వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు సమాచార హక్కు చట్టాన్ని భయంతో కాకుండా బాధ్యతతో అమలు చేయాలని, యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత గడువులో నిర్భయంగా అందజేయాలని ఆయన కోరారు. సమాచార హక్కు చట్టం అమలులో మన దేశం ప్రపంచ స్థాయిలో 8వ స్థానంలో ఉన్నదని, రానున్న రోజుల్లో నెంబర్ వన్ స్థానానికి చేరుకునేలా అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సూరస్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, జాతీయ ఉపాధ్యక్షులు గోపీనాథన్ కట్టెకోలా, రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు పి. రాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య, కమ్మరి రమేష్, అరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్పొరేటర్ వ్యవహారంపై టీపీసీసీకి ఫిర్యాదు

- లింగోజిగూడలో పార్టీ క్రమశిక్షణకు సవాల్ విసిరిన ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి చర్యలు


TELANGANA PRADESH CONGRESS COMMITTEE
SC DEPARTMENT
Gandhi Bhavan, Nampally, Hyderabad - 500 001.

Erigi Ramesh
LB Nagar Constituency
SC Cell Charman

Nagarigari Preetham
Chairman, SC Corporation
Government of Telangana
Chairman - TPCC SC Dept

To,
The
Sri Bomma Mahesh Kumar Goud Garu
President, TPCC

విషయం :- ఎల్. బి నగర్ నియోజకవర్గం పరిధిలో GHMC లింగోజి గూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి గారి వింత ప్రవర్తన గురించి

H.No. 5-5-212/193, Indira Nagar Colony, Opp.Sushma Theater, Vanastalipuram, Hyderabad - 500070.
E-mail:erigiramesh@gmail.com | Cell: 9177516212, 6304661378

**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి వ్యవహారం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర కలకలం రేపుతోంది. పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆయన వింత ప్రవర్తనపై టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఎల్.బి.నగర్ కాంగ్రెస్ నాయకులు అధికారికంగా ఫిర్యాదు చేశారు.లింగోజిగూడ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ అయిన ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , బైరమాల్ గూడ ఫ్లైఓవర్‌కు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీజేపీ చంపాపేట డివిజన్ కార్పొరేటర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దివంగత వంగ మధుసూదన్ రెడ్డి పేరును నామకరణ చేయాలంటూ జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం అందించి, ఆ అంశాన్ని జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో పెట్టడం కాంగ్రెస్ పార్టీ శ్రేణులను విస్తుపోయేలా చేసిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ, పార్టీకి చెందిన కార్పొరేటర్ ఈ తరహా చర్యలు రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలహీనపరచి, ప్రత్యర్థి బీజేపీకి లాభం చేకూర్చేలా ఉన్నాయని వారు స్పష్టం చేశారు. కరోనా సమయంలో మరణించిన లింగోజిగూడ బీజేపీ మాజీ కార్పొరేటర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత రమేష్ గౌడ్ అంత్యక్రియల్లో పాల్గొన్న సందర్భంలో కూడా, రమేష్ గౌడ్ కుమారుడిని ఏకగ్రీవంగా లింగోజిగూడ కార్పొరేటర్‌గా చేస్తామని బహిరంగంగా ప్రకటించడం ద్వారా బీజేపీకి వత్తాసుగా నిలిచినట్టు ఆయన ప్రవర్తన స్పష్టమైందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను కాలరాస్తూ, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న జీహెచ్ఎంసీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పై తక్షణమే పార్టీ పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని టీపీసీసీని ఎల్.బి.నగర్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.నగర ప్రయాణానికి కీలకంగా మారిన ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు నిర్మించిన బైరమాల్ గూడ ఫ్లైఓవర్‌కు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు లేదా దివంగత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పేరు లేదా తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు శ్రీకాంత్ చారి పేరును నామకరణ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గంట శ్రవణ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇరిగి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పృథ్వీ రాజ్, శ్యామల్ రెడ్డి, విటల్ రెడ్డి, మైనార్టీ నాయకులు జానీ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచే కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్



**తిరుమలగిరి, విశాలభారతి :** తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో నర్సరీలో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని సర్పంచి బోయపల్లి కిషన్ బుధవారం ప్రారంభించారు. అలాగే ఉపాధి హామీ పని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామ పెద్దలు లక్ష్మయ్య, చెరుకు సోమయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దంపతులు



**విశాలభారతి, గోదావరిఖని:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , వారి సతీమణి మనాలి ఠాకూర్ 38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి నెలకంటి రాము ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలను ప్రత్యక్షంగా కలసి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, చేతి గుర్తుకు ఓటు వేసి 38వ డివిజన్ నుంచి నెలకంటి రాముని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటోనగర్‌లో మౌలిక వసతులు కల్పిస్తాం

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**నిజామాబాద్, విశాలభారతి:** బోధన్ పట్టణ శివారులోని ఆచంపల్లి ఆటోనగర్లో మౌలిక వసతులు కల్పిస్తాము అని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు బుధవారం సాయంత్రం బోధనకు వచ్చిన ఆయన ఆటోనగర్లో పర్యటించారు కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు సిసి రోడ్లు డ్రైనేజీలు లేవని స్థానికులు సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు కనీస వసతులను కల్పించాలి అని కోరారు మున్సిపాలిటీలో కొత్తగా చేరిన కాలనీలలో అన్ని వసతులు కల్పిస్తామని సుదర్శన్ రెడ్డి అన్నారు స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గంగా శంకర్ నాగేశ్వరరావు సాంబిరెడ్డి రామ్మూర్తి నాయుడు వీరభద్రరావు రామకృష్ణారెడ్డి సురేందర్ గౌడ్ సాయిలు తదితరులు ఉన్నారు.

## స్థానికులు నిందలు వేశారంటూ ఆత్మహత్యాయత్నం



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని 17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసి చివరి నిమిషంలో ఉపసంహరించుకున్న పస్తం మల్లమ్మ బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.స్థానికులు డబ్బులు తీసుకొని నామినేషన్ ఉపసంహరణ చేసుకొని వార్డులో ఎన్నికలు లేకుండా చేశావంటూ కాలనీవాసులు చివాట్లు.. అపనిందలు వేయడంతో ఆమె తీవ్ర మనస్థాపానికి గురైంది.తన ఇంట్లోనే చీరతో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు యత్నించింది.ఆ సమయంలో అక్కడే ఉన్న కొంతమంది పార్టీ కార్యకర్తలు గమనించి డోర్లను బద్దలు కొట్టుకొని లోపలికి వెళ్లి మల్లమ్మను కాపాడారు.

## న్యాయవాదుల హత్యలకు చెక్ పెట్టాలి

- వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి
- యువ న్యాయవాది స్వప్న హత్యపై అజ్మీరా హరిసింగ్ నాయక్ ఆగ్రహం



**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** భారత రాజ్యాంగ పరిరక్షకులుగా, సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో కొనసాగుతున్న న్యాయవాదులకు నేడు రక్షణ లేకుండా పోయిందని, వారి భద్రత, సంక్షేమం కోసం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అబ్దుల్లాపూర్‌మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ న్యాయవాది స్వప్న చేవెళ్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తుండగా, బుధవారం నాడు ఆమె దారుణ హత్యకు గురికావడం తీవ్ర కలచివేతకు గురిచేసిందన్నారు. ఈ ఘటనను సిపిఐ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల దేశవ్యాప్తంగా ఏదో ఒక చోట న్యాయవాదులపై దాడులు, హత్యలు జరుగుతుండటం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. పీడిత ప్రజలకు న్యాయం అందించేందుకు నిరంతరం పోరాడుతున్న న్యాయవాదులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రం మంథనిలో న్యాయవాది వామన్ రావు దంపతుల హత్య ఘటన మరువకముందే, ఇప్పుడు యువ న్యాయవాది స్వప్న దారుణ హత్యకు గురికావడం బాధాకరమని అన్నారు. ఈ హత్యకు పాల్పడిన హంతకులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో న్యాయవాదులపై ఇలాంటి దాడులు, హత్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని అజ్మీరా హరిసింగ్ నాయక్ స్పష్టం చేశారు.

## పదవి కోసం ప్రజలను మోసం చేసిన సర్పంచ్

**మునుగోడు, విశాలభారతి:** మునుగోడు మండలం జక్కల వారి గూడెం గ్రామం లో సర్పంచ్ ఎలక్షన్స్ కు ముందు పదవి కోసం ఊర్లో ఉన్న హనుమాన్ గుడికి డబ్బులు ఇస్తానని మాట ఇచ్చాడు. ఇచ్చిన మాట ప్రకారం ఎలక్షన్స్ కు ముందు గ్రామ పెద్ద మనుషుల దగ్గర హనుమాన్ గుడి డెవలప్మెంట్ కోసం డబ్బులు ఇచ్చాను అని చెప్పాడు. ఎలక్షన్స్ లో గెలిచిన తర్వాత నాకు మెజారిటీ రాలేదని ఇచ్చిన డబ్బులు నాకు వాపస్ ఇవ్వాలని పెద్ద మనుషులతో కలిసి వాళ్లకు చేతి మాములు ఇచ్చి. ఇచ్చిన డబ్బులు తిరిగి మళ్లీ తీసుకున్నాడు. ఈ విషయం గ్రామ ప్రజలకు తెలిసి గ్రామ ప్రజలు గ్రామ పెద్దలను అడగ్గా అతనికి అనుకున్నంత మెజారిటీ రాలేదని డబ్బులు తిరిగి ఇచ్చామని చేతులు దులుపుతున్నారు..

## కార్పొరేటర్ అభ్యర్థి దొంత శ్రీనివాస్ గెలిపిద్దాం



**విశాలభారతి, గోదావరిఖని:** 43 డివిజన్ లో విస్తృత ప్రచారం లో డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి గా ఆశీర్వదించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారంలో భాగంగా చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఇక్కడి కొంత మంది స్వార్థ రాజకీయ నాయకులు ముక్కు ముఖం తెలువని వలసవాదలకు వస్తున్న వారిని తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.43 వ డివిజన్ సంపన్న వర్గాల ప్రజలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తూ మన డివిజన్లో అభివృద్ధికి బాటలు వేసిన మన 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన దొంత శ్రీనివాస్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని సంపన్న వర్గాల ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.డివిజన్ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతులు కల్పించడం కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా మనమందరం ముందుకు సాగాలని అలాగే ఇది వ్యక్తిగత విజయం కాదు ఇది 43వ డివిజన్ కుటుంబ ఐక్యతకు నిదర్శనం అని సంపన్న వర్గాల ప్రజలందరం కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయం సాదించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## వరల్డ్ మాస్టర్ గేమ్స్‌కు భారత మాస్టర్ క్రీడాకారుల వీడ్కోలు సభ



**కూకట్ పల్లి విశాలభారతి:** వరల్డ్ మాస్టర్ గేమ్స్-2026లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్న మాస్టర్ క్రీడాకారులకు హైదరాబాద్‌లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు 2026 ఫిబ్రవరి 5 నుంచి ఫిబ్రవరి 15 వరకు అబుదాబిలో జరగనున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎస్సీఈఆర్టీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో పలువురు ప్రముఖులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు)ఒలింపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు ఎ.పి. జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మాస్టర్ క్రీడాకారులు అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఎంజీఏటి ఛైర్మన్ డాక్టర్ కె. రామ్ రెడ్డి, యునైటెడ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి.లక్ష్మణ్,ఎంజీఏటి కార్యదర్శి డాక్టర్ వై. రామారావు, ఎంజీఏటి వైస్ ప్రెసిడెంట్ జి. రవీంకాత్ శర్మ, తెలంగాణ త్రో బాల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ టి. కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రముఖులు మాట్లాడుతూ మాస్టర్ క్రీడాకారుల కృషిని ప్రశంసిస్తూ, వారి నిబద్ధత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. అంతర్జాతీయ పోటీల్లో భారత పతాకాన్ని ఎగరవేసేలా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం మాస్టర్ క్రీడల ప్రోత్సాహానికి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

- 200 మందికి పైగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు
- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొంగరి యాదగిరి




**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** పేదలకు వైద్యసేవలు అందించి వారికి సంపూర్ణ ఆరోగ్యం కల్గించాలన్న ఉద్దేశ్యంతో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొంగరి యాదగిరి అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో మాల్ స్టార్ హెల్త్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య మాట్లాడుతూ వైద్యశిబిరాలు ఏర్పాటు వలన దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించ వచ్చునని, సకాలంలో ఉన్నత వైద్యసేవలు అందిస్తే వ్యాధిగ్రస్థులకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొంగరి యాదగిరి మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరంలో 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులకు మందులు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పోలేపల్లి వినోద్ , గ్రామ ఉపసర్పంచ్ జనిగే శ్రీశైలం, యూత్ ప్రధాన కార్యదర్శి యంజాల అంజయ్య, ముచ్చర్ల వెంకటరమణ, జనిగే వెంకటేష్, జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకం కృష్ణ , బండి అలెగ్జాండర్, పెరుమండ్ల రమేష్, వార్డు సభ్యులు బాబర్, చంద్రకాంత్, పంది సుధాకర్, రాకేష్, శ్రీను, పంది నరసింహ, రామచందర్, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9 న భూ సర్వే చేపట్టనున్న రెవెన్యూ అధికారులు

- భూ సర్వేతో గ్రామా సరిహద్దు నిర్ధారణ చేయనున్న అధికారులు




**కీసర,విశాలభారతి :** భూ భారతి భూ సర్వే లో భాగంగా కీసర మండలం యాదగిరి పల్లి గ్రామన్నీ పైలెట్ ప్రాజెక్ట్ కింద ఈ నెల 23 వ తేదీన యాదగిరిపల్లి గ్రామంలో భూ భారతి భూసర్వే కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించిన రెవెన్యూ అధికారులు.మొదట ఈ భూ సర్వే కార్యక్రమంలో గ్రామ సరిహద్దులు కొలవడం జరుగుతుంది.కావున గ్రామంలో చిత్తారమ్మ జాతర ఉన్న నేపథ్యంలో ఈ భూ భారతి భూసర్వే కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగింది.బుధవారం యాదగిరిపల్లి గ్రామ ప్రజలకు రైతులకు భూ సర్వే కార్యక్రమంలో భాగంగా గ్రామ సరిహద్దు నిర్ధారణ చేయడం కొరకు అంటూ సాధారణ నోటీస్ ఇచ్చిన సర్వేయర్ వినయ్ కృష్ణ.ఈ నెల 9 వ తేదీన యాదగిరిపల్లి గ్రామ సరిహద్దు అయిన శుభం ఫంక్షన్ హాల్ వద్ద గ్రామ సరిహద్దు నిర్ధారణ రికార్డు చేయడానికి సరిహద్దు పట్టాధరలు అలాగే గ్రామ ప్రజలు,రైతులు మాజీ ప్రజాప్రతినిధులు అందరూ ఈ భూ సర్వేలో పాల్గొనాలీ అని మండల సర్వేయర్ వినయ్ కృష్ణ కోరారు.

# బీఆర్ఎస్ డబ్బులు తీసుకుని కాంగ్రెస్‌కి ఓటు వేయండి



**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మూడు చింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో నిర్వహించిన బహిరంగ సభల్లో మంత్రి, చీఫ్ విప్‌లు ప్రసంగించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌కు మూడు చింతలపల్లి సమస్యలు ఎందుకు పట్టలేదని మంత్రి ప్రశ్నించారు. పేదల కోసం సన్న బియ్యం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని అప్పట్లో ఎందుకు ఆలోచించలేదని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, పేదల కోసం ఒక్కసారైనా ఆలోచన చేశారా అంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. పదేళ్లు అధికారంలో ఉండి పేదవాడికి చేయూత ఇవ్వలేని ప్రభుత్వం ఇప్పుడు మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. తాము కేసీఆర్ లాగా గ్రామాలను దత్తత తీసుకొని మభ్యపెట్టమని ఆ గ్రామాలని అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి అన్నారు. ఎమ్మెల్యేగా మల్లారెడ్డి దోచుకున్న సంపద ప్రజలకు తిరిగి రావాలంటే ఎన్నికలే మార్గమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఇచ్చే డబ్బులు తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ప్రజలను కోరారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. ఎంసీ పల్లి మున్సిపాలిటీలో చైర్మన్‌తో పాటు అన్ని కౌన్సిలర్ స్థానాలు కాంగ్రెస్‌వే అవుతాయని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజల గుండెల్లో అన్ని సంక్షేమ పథకాలు చేరాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ ఎన్నికల్లో మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, గతంలో ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని, ఇప్పుడు పేదల కోసమే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు.ఈ ఎన్నికల్లో ఓడిపోతే పదవులు పోతాయని భయపడేది బీఆర్ఎస్ మాత్రమేనని, కాంగ్రెస్‌కు పేద ప్రజలే అసలు బలమని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లకు వెళ్లేందుకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా పేదల సమస్యలు పట్టించుకోలేదని మండిపడ్డారు.

పైసలతో రాజకీయం చేయడం కాంగ్రెస్ సంస్కృతి కాదని, అభివృద్ధి చేసి చూపించడమే తమ లక్ష్యమన్నారు. మొత్తం మూడు మున్సిపాలిటీల్లో ప్రతి మున్సిపాలిటీకి రూ.50 కోట్ల వరకు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ, కన్జర్వేషన్, రోడ్లు, తాగునీరు వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తామని తెలిపారు.ఎంసీ పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ చైర్మన్ అవుతాడని, ఒక్క వార్డు కూడా కోల్పోమని స్పష్టం చేశారు. పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని వాళ్లు ఇప్పుడు హామీలతో మోసం చేయలేరన్నారు.

## అవగాహనతోనే మార్పు సాధ్యం


- ప్రమాదానికి గురైన కారును ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు
- రిబ్బన్ కట్ చేసే ప్రారంభించిన జిల్లా ఎస్పీ
- "అరైవ్ అలైవ్"లో భాగంగా ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసుల కృషి




**ఆదిలాబాద్ , విశాలభారతి:**"అరైవ్ అలైవ్" లో భాగంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ నూతనంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు రోడ్డు ప్రమాదంలో అతివేగంతో ప్రమాదానికి గురైన కారును వాహనదారులకు కనిపించే విధంగా "కుప్టి ఘాట్" రోడ్ లో ఏర్పాటుచేసి ఈ రోజు దానిని ప్రారంభించడం జరిగింది. ఈ సంవత్సరం ప్రమాదాలను తగ్గించి ప్రాణం విలువ తెలిపాలని ప్రజలకు అవగాహనతోనే సాధ్యమవుతుందని వివిధ రకాలైన ప్రజాహిత కార్యక్రమాలతో ప్రజలకు చేరుకోవడం జరుగుతుంది. అందులో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వేగం వల్ల ప్రాణం పోతుందనే విషయాన్ని తెలియజేసే విధంగా ఇలాంటి కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. ప్రజలు వీటిని దృష్టిలో ఉంచుకొని వేగాన్ని తగ్గించి, వాహన నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ లాంటివి చేయకుండా ఉండాలని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉంటాయని గుర్తు చేశారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం ప్రాణ నష్టానికి కారణమవుతుందని విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ప్రతి వాహనదారుడు గమనిస్తూ వాహనాన్ని నడపాలని తెలిపారు. ఇలాంటి వాటిని చూసి నేర్చుకొని ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని తెలిపారు. ఈ కారును జిల్లా పోలీసులు మరియు కేఎన్ఆర్ హైవే సంస్థ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ సంస్థ సిబ్బంది ఇచ్చోడా సీఐ బండారి రాజు, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## బీజేపీ బడ్జెట్ దోపిడీ విధానాలకు నిదర్శనం

- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అశోకన్న


CPI (M-L) NEW DEMOCRACY
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ
Telangana State Committee
CP Bhavan, 2-1-716 (B-34), (F-1), Vidyanagar Railway Station Raod, Vidyanagar, Hyderabad - 500044.
State Secretary
Ashok
Dt. 4/02/2026
2026-27 కేంద్ర బడ్జెట్ ప్రజావ్యతిరేకం, దేశాన్ని పరాధీనత వైపు నడిపిస్తోంది.
- పేదలపై కోతలు-సంపన్నులకు రాయితీలు : బీజేపీ బడ్జెట్ దోపిడీ విధానాలకు నిదర్శనం.
- వ్యవసాయం, కార్మికులు, రాష్ట్రాలపై దాడి చేసిన కేంద్ర బడ్జెట్‌ను ముక్తకంఠంతో ఖండించాలి.
CPI (ML) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అశోకన్న.
అశోక్
కార్యదర్శి
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ
తెలంగాణ రాష్ట్ర కమిటీ

**మహబూబాబాద్, విశాలభారతి:** గత ప్రభుత్వాలకు తీసిపోకుండా బిజెపి ప్రభుత్వం తమ పుష్కర కాలంలో పేద ప్రజలకు వ్యతిరేకంగా సంపన్న వర్గాలకు (స్వదేశీ, విదేశీ) అనుకూలమైన బడ్జెట్ లను రూపొందిస్తుంది. దీని ఫలితంగా పేదలు మరింత పేదలుగా, సంపన్నులు మరింత సంపన్నులుగా, పెరుగుతున్నట్లు భారత ఆర్థిక గణాంకాలు రుజువు చేస్తున్నాయి. వ్యవసాయక దేశంలో వ్యవసాయ రంగానికి బడ్జెట్ ను కుదించడం, మౌలిక సదుపాయాల లేమితో రైతులు ఆర్థిక భారంలో చిక్కిపోయి ఆత్మహత్యలకు గురవుతున్నారు. పారిశ్రామిక ఉత్పత్తులను సృష్టించే కార్మికులకు ఏ హక్కులు లేని కట్టు బానిసలుగా మార్చడానికి, పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడులను అమల్లోకి తెచ్చింది. 2047 నాటికి భారత్ ను ఆర్థిక అగ్రరాజ్యంగా రూపొందిస్తామని మోదీ ప్రగల్భాలు వట్టి గాలి బుడగల్లాంటివని ప్రస్తుత బడ్జెట్ ప్రతిపాదనలే తేట తెల్లం చేస్తున్నాయి. సామ్రాజవాది ట్రంపు విధించే సుంకాల విషయంలో భారత ప్రధాని మోదీ వైఖరి డోలయా మానంగా మారింది. ఓ వైపున వ్యతిరేకిస్తూ మరోవైపు పెట్టుబడి పెట్టడానికి గేట్లు బార్ల తెరిచి ఉంచిందు. ఇదే దోపిడి దారులకు నమ్మకమైన దళారీగా మారడానికి నిదర్శనం. బిజెపి ప్రభుత్వం దేశంలోని ఖనిజ సంపాదను, లక్షల ఎకరాల భూములు, తదితరాల స్వదేశీ, విదేశీ బహుళ జాతి కంపెనీలకు దోచుకోవడానికి హక్కులు కల్పిస్తుంది. మరోవైపు ఈ విధానం సరైనది కాదని వ్యతిరేకించినందుకు ఆదివాసీలను, వారికి అండగా ఉన్న పోరాట శక్తులను యుద్ధం పేరుతో అంతమొందిస్తుంది. నేటి బడ్జెట్లో పేద, మధ్యతరగతి వర్గాలకు అందాల్సిన సబ్సిడీలలో కోతలు విధించింది. రాష్ట్రాలకు వచ్చే పన్నులలో కోత విధించింది. ఫెడరల్ విధానాలను తుంగలో తొక్కింది. చట్టాలలో ప్రజలకు హక్కులు ఉండకూడదనే లక్ష్యం పెట్టుకుంది. అందుకే ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వికసిత్ భారత్ (జీ) రామ్ జీ పథకాన్ని తీసుకు వచ్చింది. ఇది భారత గ్రామీణ పేదలకు వ్యతిరేకమైనది. ఆయా రాష్ట్రాలు 10శాతం ఆర్థికాన్ని భరించేది 40శాతం భరించాలని షరతులు పెట్టింది. హక్కులన్నిటిని కేంద్రం వద్దనే ఉంచుకుంది. క్రమంగా పథకాన్ని నీరు కార్చడానికి భూమికను తయారుచేసింది. 1947 పూర్వ పరిస్థితిని తీసుకురావడానికి, దేశాన్ని మరింత పరాదీనతకు గురిచేయడానికి, బిజెపి విధానాలు పాలన విధానాలు కొనసాగుతున్నాయి. 2026 2027 బడ్జెట్ ప్రతిపాదనలు అందుకు తోడ్పడే విధంగా ఉన్నాయి. కనుక ఈ బడ్జెట్ ను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ సంస్థలు ముక్త కంఠంతో ఖండించాలని, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతుంది.

## టీజీఎండిసి అధికారులపై రైసింగ్ కాంట్రాక్ట్‌లపై చట్టరీత్యా చర్య తీసుకోవాలి



**మణుగూరు, విశాలభారతి :** మణుగూరు మండలం రామానుజవరం రెవెన్యూ పరిధిలోని సాంబాయిగూడెం చిక్కుడు గుంట ప్రాంతంలో పట్టా భూముల పేరుతో అక్రమ ఇసుక తవ్వకాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఆరోపించారు. బుధవారం స్థానిక రైతులు మండల బిజెపి నాయకులతో కలిసి ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకవైపు సంబంధిత పట్టా భూములు సేద్యం చేస్తుండగా మరోవైపు అదే సర్వే నెంబర్లు తో టిజిఎమ్డీసీ ద్వారా అక్రమంగా అనుమతులు పొంది గోదావరి మధ్యభాగంలో భారీ యంత్రాలతో త్రవ్వకాలు జరపుతున్నారన్నారు. దీని వలన లంక భూములు గోదావరి వరదలు వచ్చినప్పుడు పెద్ద ఎత్తున కోతకు గురవుతున్నాయని అన్నారు. ఆ ప్రాంతంలో వ్యవసాయం చేసుకునే సన్నా చిన్నకారు రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేక ఉపాధి కోల్పోతున్నారని వారు అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దీనికి ఎన్ ఓ సి ఇచ్చిన రెవెన్యూ అధికారులు అనుమతులు ఇచ్చిన మైనింగ్ టీజీఎండిసి అధికారుల పైన రైసింగ్ కాంట్రాక్ట్ ల పైన చట్టరీత్యా చర్య తీసుకోవాలని సీతారామరాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పట్టా బిక్షపతి, జిల్లా నాయకులు కుంజా రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మురళి మోహన్, రాజు, గణపారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాడులో పశువైద్య శిబిరం ప్రారంభం



**పాల్వంచ, విశాలభారతి:** పాల్వంచలోని గుడిపాడు మైత్రి సెంటర్‌లో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.పశువుల పోషణలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ రాంజీలాల్, గోపాలమిత్ర సూపర్వైజర్ సాయి ప్రకాష్, మైత్రి సిబ్బంది అజ్గర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి ప్రతినిధి, విశాలభారతి:** తరగతి గదిలో పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, బయట ప్రపంచంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలు ఆలోచించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడం ద్వారా తమ ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావాలంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహం కీలకమని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు మూడు రోజులపాటు నిర్వహించనున్న "ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బూట్ క్యాంప్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు చూపేలా ప్రాజెక్టులు రూపొందించేందుకు ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అలాంటి ప్రాజెక్టులను ఉత్పత్తుల రూపంలోకి తీసుకువచ్చే దిశగా విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ బూట్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి నుండి విభం వ్యాస్, వాద్వానీ ఫౌండేషన్ నుండి శ్యామ్, డాక్టర్ హెచ్. శ్రీనివాస్ వరప్రసాద్, అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ భరత్ కృష్ణ, ప్రిన్సిపాల్ రవికుమార్, జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్‌తో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సామాజిక న్యాయ దినోత్సవం



**అశ్వాపురం, విశాల భారతి :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జీ, బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటాలకు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మనిధర్ రాజేశ్వరరావు,

కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ముత్యాలరావు



**అశ్వాపురం, విశాలభారతి :** మండల ఎంపీడీవో గా జి ముత్యాలరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న ఎంపీడీవో మున్సిపల్ ఎన్నికల విధుల నిర్వహణపై వెళ్లడంతో ఇంచార్జ్ ఎంపీడీవో గా జిల్లా పరిషత్ ఉన్నత అధికారులు ఆయనను నియమించారు. ఈ సందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ పంచాయతీ ఉన్నతాధికారు లు తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని మండల అభివృద్ధికి శక్తి వంచన మేర కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## రహదారులు మన సుఖ జీవన మార్గాలు



**విశాలభారతి:** నేడు ప్రపంచంలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరిగే దేశాల్లో భారతదేశం ముందు వరుసలో ఉంది.ఇక దేశం లోని రాష్ట్రాల్లో తమిళనాడు,ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు కూడా అదే వరసన చేరాయి.ఇది ఒక తీవ్రమైన సమస్యగా పరిణమించింది.ప్రతినిత్యం వందలాదిమంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారు.ప్రధానంగా అతివేగం,నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోను ఉపయోగిస్తూనే డ్రైవింగ్ చేయడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయటం,రెడ్ లైట్ వద్ద దూకడం ,సరిగా లేదని తెలిసి కూడా రోడ్డుపై అజాగ్రత్తగా వెళ్లడం లాంటి అంశాలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా పేర్కొనవచ్చు.ఈ సామాజిక సమస్య మిలియన్ల కొద్దీ జీవితాలను ప్రభావితం చేస్తున్నది.అందుకని ప్రభుత్వం మెరుగైన రోడ్డు సదుపాయాలు కల్పించకపోవడం ఒక ఎత్తైతే,వ్యక్తిగా మనం బాధ్యతాయుత ప్రవర్తనతో నడుచుకున్నప్పుడు ఈ రోడ్డు ప్రమాదాల బారి నుండి తప్పించుకోవచ్చు.ఇక నుండైనా ఈ క్రింది రోడ్డు నియమాలను పాటిద్దాం. పౌరులుగా పదిమందికి ఈ నియమాలను తెలియపరుద్దాం.రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ ఫీడి



**అశ్వాపురం, విశాలభారతి:** మండలంలోని అశ్వాపురం, తుమ్మల చెరువు, గొందిగూడెం పంచాయతీ పరిధిలో బుధవారం హౌసింగ్ ఫీడి రవీంద్రనాథ్ కోరెంవారి గుంపు లో గల ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కొరెం పుల్లయ్య , పాయం క్రుపావతి ఇంటికి వచ్చి వారి ఇంటి నిర్మాణ పనులు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు అలాగే గొందిగూడెం పంచాయతీలో లబ్ధిదారులు ఏనిక సాధిని గొల్లపల్లి మంగమ్మ ఇల్లు పరిశీలించారు అశ్వాపురం గ్రామపంచాయతీలో లబ్ధిదారులు మురికిపూడి ద్రౌపతి దండగుల అరుణ కుమారి ఇల్లు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న తరువాత బిల్లులు పడుతున్నాయా అని అక్కడికి వచ్చిన లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు మరి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి రవీంద్రనాథ్, ఏఈలు ఉదయ్ కుమార్ ఉదయ్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేష్, మధుసూదన్, దినేష్, సర్పంచులు ఉప సర్పంచులు, బానోత్ సదర్ లాల్, ఎట్టి నరేష్, కాటిబోయిన గంగయ్య, ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై దాడి



నిజామాబాద్, విశాలభారతి: బోధన్ మండలం అందాపూర్ శివారులో పేకాట స్థావరంపై బుధవారం పోలీస్ కమిషనర్ ప్రత్యేక బృందం అధికారులు దాడులు చేపట్టారు. నిజామాబాద్ సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసిపి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో అంబాపూర్ శివారులో పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు పేకాటరాయిలు పట్టుబడ్డారు వీరి వద్ద నుంచి 5250 నగదు ఎనిమిది సెల్ ఫోన్లు నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరుచుకున్నారు బోధన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ ఫిజులతో చూడొద్దు

**ట్రస్మా అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి**




**కూకట్ పల్లి, విశాలభారతి:** బడ్జెట్ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలతో పోల్చి చూడవద్దని తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సమావేశం ఓల్డ్ బోయిన్పల్లి లోని గ్రీన్ వుడ్ పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఫీజు రెగ్యులేషన్ కమిటీని తీసుకురావడంలో తప్పు లేదని కానీ కార్పొరేట్ ఫీజులను పరిగణలోకి తీసుకోవడమే బాధాకరమన్నారు. సామాన్యుల పిల్లలంతా బడ్జెట్ పాఠశాలల్లోనే చదువుతున్నారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఇక్కడి పాఠశాలల్లో ఫీజులు అత్యధికంగా ఉండవని గుర్తు చేశారు. ప్రొఫెషనల్ టాక్స్, ట్రేడ్ టాక్స్ పేరుట ఇబ్బందులకు గురి చేయొద్దని విజ్ఞప్తి చేశారు. సమాచార హక్కు చట్టం పేరుతో, విద్యార్థి సంఘాల పేరుతో, ఇతర సంఘాల పేర్లతో పాఠశాలల నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి నుంచి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి సారించకపోతే ఆందోళనకు కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను, విద్యా సంస్థలకు సంబంధించిన పూర్తిస్థాయి జీవోలతో రూపొందించిన డైరీ ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు, బాలానగర్ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా బాధ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కార్యక్రమం



**విశాలభారతి, గోదావరిఖని:** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 46వ డివిజన్ లో ఎస్ ఐ రమేష్ మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులకు డూ'స్ అండ్ డోంట్'స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిబంధనలు, నియమావళి గురించి అభ్యర్థులకు స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్‌ను పాటించాలి, గొడవలు, సోషల్ మీడియా లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, సందేశాలు చేయడం, వ్యక్తిగత దుషణలు, అక్రమ, అసత్య ప్రచారం చేయరాదని సూచించారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలు, ప్రచార విధానాలు, అనుమతులు తీసుకోవాల్సిన అంశాలు, ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేయకూడదనే విషయాలను అధికారులు వివరించారు. అలాగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే తీసుకునే చర్యల గురించి కూడా అవగాహన కల్పించారు. ప్రశాంతమైన వాతావరణంలో, న్యాయమైన ఎన్నికలు జరగాలంటే ప్రతి అభ్యర్థి ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల కు 100మీటర్లు దూరం లో ఉండాలి, కేంద్రం వద్ద కండువాలు ధరించి ప్రచారం చేయకూడదు. గుంపులు గుంపులుగా ఉండకూడదు. ఓటు వేయడానికి వెళ్లే సమయంలో మొబైల్ ఫోన్ కేంద్రం లోకి తీసుకెళ్ల కూడదు. ఎన్నికలు అనంతరం, ఫలితాల వెల్లడి వరకు ఎన్నికలు కోడ్ ఉంటుంది కనుక ఎలాంటి విజయోత్సవ ర్యాలీ లు టపాకాయలు కాల్చడం చేయకూడదు. ఓడిపోయిన అభ్యర్థులను ఎవరిని కించపరిచే విధంగా, అసభ్యకరంగా మాట్లాడకూడదు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని కోరారు.


## భూక్య బుజ్జి రాంజీ నాయక్ విస్తృత ప్రచారం



**మహబూబాబాద్, విశాలభారతి:** మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 6వ వార్డు బేతోలు నుంచి బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా భూక్య బుజ్జి రాంజీ నాయక్ ప్రజల ముందుకు వచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచిన ఆయన గడప గడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను కలిసి తమ సమస్యలను తెలుసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, పేదల సంక్షేమమే తమ ప్రధాన ఎ జెండా అని ఆయన తెలిపారు. బుజ్జి రాంజీ నాయక్‌ను గెలిపించి కారుకు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. వార్డు ప్రజల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయాలి

**జిల్లా సంక్షేమ అధికారి యం. సబిత**



2nd ORDINARY ELECTIONS TO MUNICIPALITIES & MUNICIPAL CORPORATIONS, 2026
PROFORMA - V
Report on No. of Final Contesting Candidates including Unanimously Elected Candidates
( To be sent after Withdrawal of Candidature i.e., on 03.02.2026 after 3:00PM)

| Sl. No. | Name of the District | Name of the Municipal Body | No. of Wards | AAP | BSP | BJP | CPI (M) | INC | AIMIM | BRS | TDP | YSRCP | All India Forward Block | CPI | Janasena Party | Indian Union Muslim League | Other Registered Political Parties registered with TGSEC | Independents | Final Contesting Candidates (Total) | Unanimously Elected Candidates | Total (20+21) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 1 | Mahabubabad | Dornakal | 15 | 0 | 1 | 13 | 1 | 15 | 0 | 14 | 0 | 0 | 0 | 0 | 1 | 0 | 0 | 19 | 64 | 0 | 64 |
| 2 | Mahabubabad | Kesamudram | 16 | 0 | 0 | 15 | 0 | 16 | 0 | 16 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 2 | 9 | 58 | 0 | 58 |
| 3 | Mahabubabad | Mahabubabad | 36 | 0 | 0 | 29 | 5 | 32 | 0 | 35 | 0 | 0 | 1 | 11 | 4 | 0 | 0 | 38 | 155 | 0 | 155 |
| 4 | Mahabubabad | Maripeda | 15 | 0 | 0 | 15 | 4 | 15 | 0 | 15 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 4 | 10 | 63 | 0 | 63 |
| 5 | Mahabubabad | Thorrur | 16 | 0 | 3 | 16 | 4 | 16 | 0 | 16 | 0 | 0 | 0 | 0 | 3 | 0 | 0 | 5 | 63 | 0 | 63 |
| | Grand Total | | 98 | 0 | 4 | 88 | 14 | 94 | 0 | 96 | 0 | 0 | 1 | 11 | 8 | 0 | 6 | 81 | 403 | 0 | 403 |

**మహబూబాబాద్ విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లాలోని అన్ని కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలకు చెందిన సంస్థల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 ప్రకారం తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి యం. సబిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. షీబాక్స్ : https: //shebox.wcd.gov.in ఏర్పాటు చేయని లేదా ఐసి వివరాలను పోర్టల్లో నమోదు చేయని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున, సంబంధిత అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమలు వెంటనే అంతర్గత ఫిర్యాదు కమిటీని ఏర్పాటు చేసి, పూర్తి వివరాలను షీబాక్స్ పోర్టల్లో నమోదు చేయాలని కోరారు. ఈ విషయాన్ని గమనించి తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మరియు సంస్థల యాజమాన్యాలకు తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్, విశాలభారతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 6న నిజామాబాద్ జిల్లా పర్యటనకు హాజరు కానున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య జిల్లా అధికారులతో కలిసి మంగళవారం సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ప్రాంతాన్ని సీ.ఎం సభా స్థలిగా ఖరారు చేసిన నేపథ్యంలో కలెక్టర్ , సీ.పీ క్షేత్రస్థాయిలో ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, వేదిక తదితర వాటి ఏర్పాట్లను నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. వీరి వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ సర్దార్ సింగ్, ట్రాన్స్కో ఎస్.ఈ రాజేశ్వర్, ఆర్టీసీ ఆర్.ఎం జ్యోత్స్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ తదితరులు ఉన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విస్తృత అవగాహన



మహబూబాబాద్, విశాలభారతి: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం, ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించడం, సమయానికి సరైన చికిత్స అందేలా చేయడమే ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న జరుపుకునే ఈ దినోత్సవం కేవలం ఒకరోజు కార్యక్రమం కాదని, మానవాళి ఆరోగ్యం కోసం సాగుతున్న నిరంతర ఉద్యమమని పేర్కొన్నారు. 2025-2027 సంవత్సరాల ప్రచార థీమ్ "యునైటెడ్ బై యూనిక్" ప్రతి క్యాన్సర్ రోగి ప్రయాణం ప్రత్యేకమైనదైనా, సమాజం మొత్తం కలిసి క్యాన్సర్ భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచిస్తుందన్నారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ గణాంకాల ప్రకారం దేశంలో క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో కూడా పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందని తెలిపారు. జీవనశైలి మార్పులు, పొగాకు వినియోగం, శారీరక శ్రమ లోపం, కాలుష్యం వంటి అంశాలు క్యాన్సర్ వ్యాప్తికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయని నిపుణులు హెచ్చరించారు. మాతా శిశు సంక్షేమ, ఎన్సీడీసీఎస్, టీబీ-ఎయిడ్స్ విభాగాల అధికారులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో స్క్రీనింగ్, అవగాహన కార్యక్రమాలు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల పాత్ర కీలకమని, ప్రజలు భయాలు, అపోహలు వీడి ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆరోగ్య విభాగాల అధికారులు, సిబ్బంది, ఆరోగ్య విద్యాబోధకులు పాల్గొని క్యాన్సర్ నివారణపై అవగాహన ప్రతిజ్ఞ చేశారు.

## ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశాలు

- **సూపర్వైజర్స్ పనితీరు మెరుగుపర్చుకోవాలి**
- **అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**
- **జిల్లా వైద్యశాఖ అధికారి కొత్తగూడెం**



**భద్రాద్రి ప్రతినిధి: విశాలభారతి:** కొత్తగూడెం మరియు భద్రాచలం డివిజన్ల సూపర్‌వైజర్లతో డివిజనల్ సమీక్షా సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశంలో జరిగిన కార్యక్రమాల వారీగా మరియు ఆరోగ్య సూచికల వారీగా పనితీరు మొదలగు విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధ్య శాఖ అధికారి మాట్లాడుతూ డ్యూటీలో ఎవరుకూడా అలసత్వం వహించకూడదని పనిని మెరుగుపరచుకోవాలని చూచించారు, డ్యూటీలో అలసత్వం వహించిన వారిపై వైద్య నియమాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాధారణ ఆరోగ్య సంరక్షణ పద్ధతుల గురించి.ఒత్తిడి నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను మరియు ఒత్తిడిని నియంత్రించడం రక్తపోటును ఎలా తగ్గించడంలో సహాయపడుతుందో వివరించారు. సాధారణ ఆరోగ్య అవగాహన కోసం "టి హెచ్ ఈ ఎన్ ఎస్ హెచ్ ఈ" భావనను కూడా ఆయన వివరించారు: టి అంటే దంతాలు మరియు నాలుక, హెచ్ అనగా తల, జుట్టు, గుండె మరియు చేతులు, ఈ అనగా చెవులు మరియు కళ్ళు, ఎన్ అనగా ముక్కు మరియు గోర్లు, ఎస్ అనగా చర్మం, వెన్నెముక, కడుపు, ఒత్తిడి మరియు నిద్ర .హెచ్ అనగా గుండె.ఈ అనగా సరిగ్గా తినడం అని వివరించారు. పిఓ ఎన్ సి డి డాక్టర్ మధువరన్ మాట్లాడుతూ సికిల్ సెల్ స్క్రీనింగ్ స్థితిని సమీక్షించారు.మరియు స్క్రీనింగ్ కవరేజీని పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పి ఓ మలేరియా డాక్టర్ స్పందన మాట్లాడుతూ మలేరియాప్రభావిత/అంటు వ్యాధి ప్రాంతాల గురించి వివరించారు మరియు సర్వేలు నిర్వహించడం మరియు స్ప్రేయింగ్ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయడంపై దృష్టి సారించాలని చూచించారు. పిఓ ఎన్ టి ఈ పి డాక్టర్ బి. పుల్లా రెడ్డి మాట్లాడుతూ టిబి పరీక్షలను పెంచాల్సిన అవసరాన్ని వివరించారు,మరియు స్పార్ష్ లెప్రసీ అవగాహన ప్రచారాలను (జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు) తప్పకుండా నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.సున్నా లెప్రసీ కేసులను నివేదించే సౌకర్యాలు ముందస్తుగా గుర్తించేలా రోజువారీ స్క్రీనింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఎల్ హెచ్ ఎల్ పి పోర్టల్‌ను నవీకరించడం తప్పని సరి చేయబడింది. కొత్తగూడెం డివిజన్‌లో పాము కాటు కేసులు మరియు జంతువుల కాటు కేసులు తక్కువగా నివేదించబడ్డాయని బద్దయని ,పర్యవేక్షకులను సరిదిద్దాలని మరియు సరైన నివేదికను నిర్ధారించాలని ఆదేశించారు.సూపర్‌వైజర్లు క్రమం తప్పకుండా హాస్టల్ సందర్శనలను కొనసాగించాలని మరియు నివేదికలను సమర్పించాలని కూడా ఆదేశించారు. సమావేశంలో నెలవారీ పురోగతి నివేదికలను సేకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, డివిజన్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబి రాక సందర్భంగా ఊరేగింపు



**సికింద్రాబాద్, విశాల భారతి:** బిజెపి జాతీయ అధ్యక్షులు గా నియమితులైన నితిన్ నబీ బుధవారం ఉదయం ఢిల్లీ నుండి హైదరాబాద్ కు మొదటిసారిగా విచేసిన సందర్భంగా బీజేపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు సాయిప్రసాద్ గౌడ్ అధ్యక్షతన బౌద్ధ నగర్ డివిజన్ నుండి శంషాబాద్ విమానాశ్రయము వద్ద స్వాగతం పలుకుటకు గాను వాహనాలలో ర్యాలీ గా బయలుదేరి వెళ్లడం జరిగింది. ఊరేగింపులో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్, మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, కుమార్, చైతన్య, సారధి సాగర్, జయంత్, నర్సింగ్,సురేష్, పంపరి యాదగిరి, అశోక్, కృష్ణ మాదిగ, సుశీల, సరిత, రమ, ప్రభ తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ అందజేత



**కూకట్ పల్లి, విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ లో నివాసం ఉంటున్న ఖాజా మియా వయస్సు(60) సంవత్సరాలు కిడ్నీ సమస్యతో పూజా ఆసుపత్రిలో హాస్పిటల్ లో చేరడం జరిగింది. హైదర్ నగర్ లో నివాసముండే ఎండి. ఫయాజ్ ను ఖాజామియా కుమారులు వారి కార్యాలయంలో సంప్రదించగా వారికి శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడంతో వారికి 52500 రూపాయల సీఎం ఆర్ఎఫ్ మంజూరు అయ్యింది. ఆ సీఎంఆర్ఎఫ్ చెక్కును శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఖాజా మియాకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖాజామియా సీఎం రేవంత్ రెడ్డి వి.జగదీశ్వర్ గౌడ్ ఎండి ఫయాజ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాజిద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## కీసర ఎన్ ఎన్ నగర్ కాలనిలో వివాహిత ఆత్మ హత్య

**కీసర,విశాల భారతి :** కీసర ఎన్ ఎన్ నగర్ కాలనిలో బుధవారం అత్త కోడళ్ల పంచాయతీ కాస్త కోడలు సుభాషిణి ఆత్మ హత్య కు దారితీసింది అని సమచారం.వివరాల్లోకి వెళ్తే కీసర ఎన్ ఎన్ నగర్ కాలనీలోని గత మూడు సంవత్సరాలుగా అద్దెకు ఉంటున్న మృతురాలు కార్తీక్ కుటుంబం.విషయం తెలుసుకున్న కీసర సెక్టార్ ఎస్ ఐ హరి ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకున్నారు.అనంతరం మృతి చెందిన సుభాషిణి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు.కార్తీక్ అంకిరెడ్డిపల్లి క్రేషర్ మిషన్లో అకౌంటెంట్ గా పని చేస్తున్నాడు.మృతురాలు సుభాషిణికి ఒక్క బాబు ఒక్క కూతురు ఉన్నారు.అసలు ఆత్మ హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కీసర పోలీసులు.

## విద్యుత్ ఘాతంతో లైన్మెన్ సతీష్ మృతి

**మైలర్ దేవ్‌పల్లి సబ్‌స్టేషన్ వద్ద కుటుంబ సభ్యులు, లైన్మెన్ల ఆందోళన**



**రాజేంద్రనగర్, విశాలభారతి:** మైలర్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్లె చెరువు వద్ద విషాద ఘటన చోటుచేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న సతీష్ అనే విద్యుత్ శాఖ లైన్మెన్ ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు, తోటి లైన్మెన్లు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సతీష్ మృతి అనంతరం సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు, లైన్మెన్లు మైలర్ దేవ్‌పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబాన్ని విద్యుత్ శాఖ తక్షణమే ఆదుకోవాలని, తగిన నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళన సందర్భంగా "డి ఇ,ఏఈ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# హయత్‌నగర్ డివిజన్‌లో అభివృద్ధికి ఊపిరి

- **రూ.83 లక్షలకు పైగా వ్యయంతో రోడ్ల పనులకు శంకుస్థాపన**
- **కార్పొరేటర్ కళ్లెంనవ జీవన్ రెడ్డి**

**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :**





ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఊపిరి పోస్తూ, దాదాపు రూ.83 లక్షలకు పైగా అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శంకుస్థాపనలు చేసి పనులను ప్రారంభించారు.ఈ డివిజన్‌లోని శివశక్తి నగర్, విద్యా నగర్, సూర్య తేజ కాలనీలలో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఉపశమనం కలిగించనున్నాయి. శివశక్తి నగర్‌లో సుమారు 16.50 లక్షల రూపాయల వ్యయంతో, విద్యా నగర్‌లో 43 లక్షల రూపాయల అంచనా వ్యయంతో, అలాగే సూర్య తేజ కాలనీలో 23.50 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, అంతర్గత రహదారుల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. హయత్‌నగర్ డివిజన్‌లో ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సరైన రహదారులు లేక ప్రజలు రోజూ ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. కాలనీవాసుల ఎన్నాళ్ల కోరికలను నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యమైన మెటీరియల్‌తో బలమైన రోడ్లు నిర్మించి, దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో రవాణా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రతి వీధి అభివృద్ధి చెందితేనే డివిజన్ మొత్తం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న ఆయన, ప్రజల సహకారంతో హయత్‌నగర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. తమ పదవీకాలం ముగియనున్నప్పటికీ, గత ఐదేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించినట్టే, రాబోయే రోజుల్లో కూడా ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంఘీ అశోక్, సూర్య నాయక్, నర్సింహా రెడ్డి, కాలనీ అధ్యక్షులు నీట్టుసత్తయ్య, యెర్ర శ్రీకాంత్, పోతులూరి, రామిరెడ్డి, బిక్షపతి, తోటా చారి, మహేష్, నరసింహా, రామారావు, లింగం, కృష్ణ, దశరథ రెడ్డి, గఫర్, సుధీర్ కుమార్, ప్రదీప్, విజయ్ కుమార్ రెడ్డి, అలాగే సూర్య తేజ కాలనీ అధ్యక్షులు పార్వతీపురం నరేందర్, జనరల్ సెక్రటరీ నర్రి స్వామి, వైస్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి, కోశాధికారి ముషం సత్తయ్య, జాయింట్ సెక్రటరీ జెల్లా శ్యామ్, వేణు, జెల్ల భాస్కర్, రమేష్ రెడ్డి, ఎం.డి. ముస్తఫా, చంద్రశేఖర్ రెడ్డి, అంజయ్య గౌడ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి





# చిరంజీవి సినిమాలో ‘ధురంధర్’ హీరోయిన్

మన శంకర వర ప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ట్ గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం ‘పొన్నియిన్ సెల్వన్’ ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీనిగురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మరోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Madarapu Ashok. RNI No APTEL/2010/32877.